ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 12, ఫిబ్రవరి 2024 16 పేజీలు





## నేటి భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం

16వ పేజీలో...

# అంగట్లో.. ఆదివాసీలు...!



భద్రాచలం ప్రభాతవార్త

అభం శుభం తెలీనోళ్లు ఆదివాసీలు...! శ్రమ దోపిడీకి లోనవుతున్నారు...! రెక్కల కష్టం చేసినా శ్రమకు తగ్గ కూలీ లేదు...! అక్రమ అమ్మకాలకు గురవుతున్నారు...! భద్రాచలం కేంద్రంగా మ్యాన్ సప్లై కేంద్రాలు విచ్చలవిడిగా గెలిచాయి...! ఆదివాసీల అమాయకత్వాన్ని తమ క్యాష్‌గా మలుచుకుంటున్నారు...! ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టా రాజ్యంగా ఆదివాసీలను కూలీ పనులకు సరిహద్దులు దాటి తరలించేస్తున్నారు...! ఏజెంట్ల రూపంలో కోట్లను అర్జిస్తున్నారు...! భద్రాచలం ఏజెన్సీలో పట్టపగలే సాగుతున్న శ్రమ దోపిడీ దందాపై... ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

2 లో..





- ఆదివాసీల శ్రమ దోపిడీ
- అక్రమ రవాణాకు ఆదివాసీలు
- భద్రాచలంలో మ్యాన్ సప్లై కేంద్రాలు
- దాదాపు 50 మందికిపైగా ఏజెంట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు

## ఈఐడీ బాంబ్ పేలి జవాన్‌కు తీవ్రగాయాలు

చర్ల, ప్రభాతవార్త : బీజాపూర్ జిల్లా డుంబ్రీపల్నార్ బేస్‌క్యాంపు నుండి ఏరియా డ్యామినేషన్ డీ మైనింగ్ కోసం ఆదివారం ఉదయం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డుంబ్రీపల్నార్, టైనార్ మధ్య మావోయిస్టులు అమర్చిన ఈఐడీ బాంబు పేలి జవాన్ గాయపడ్డాడు. మావోయిస్టులు అమర్చిన మరో మూడు మందుపాతరలను డిస్ట్రసిక్స్ ఫోర్స్ బాంబ్ డిస్పోసల్ స్క్వాడ్ బృందం వాటిని కనుగొని అక్కడిక్కడే ధ్వంసం చేశారు.



2 లో..

# ప్రభుత్వమే.. పద్ధతి తప్పింది

- కేంద్రం ఇచ్చిన షోకాజ్ నోటీస్‌కి జవాబిచ్చారా
- పర్యావరణ అనుమతులు లేకుండా పనులేంటి
- ఈఐఎ నిబంధనలు గాలికొదిలారు
- "టీఓఎస్" స్టేజ్‌తో సరిపెట్టాలనుకున్నారా
- ఇప్పటిదాకా ఖర్చయిందెంత

## సీతమ్మసాగర్ బ్యారేజ్ భవిష్యత్తేంటి

2వ పేజీలో...



గత ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్ పరిశీలిస్తున్న దృశ్యం (ఫైల్)

అశ్వాపురం–ప్రభాతవార్త

సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ సంగతి కాస్త పక్కనపెడిడే., గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "సీతమ్మసాగర' పరిస్థితీ అస్తవ్యస్తమే. ఈఐఎ నోటిఫికేషన్–2006 నిబంధనలను గాలికొదిలి పబ్లిక్ హియరింగ్ లేకుండా, బాధ్యతారాహిత్యంతో బ్యారేజ్ పనులు మొదలెట్టారని, ఇందుకు సమాధానం చెప్పాలంటూ తెలంగాణా సర్కార్‌కి కేంద్ర ప్రభుత్వం "షోకాజ్ నోటీస్" జారీ చేయడంతో దీని భవిష్యత్తు అయోమయంలో పడిన విషయాన్ని ఇంతకుమునుపే ప్రభాతవార్త సమగ్రంగా వెల్లడించడం జరిగింది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయిమేట్‌ఛేంజ్(ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ డివిజన్) వారు 05.09.2023 తేదీన తెలంగాణా ఇరిగేషన్‌అండ్‌క్యాడ్ ప్రిన్సిపల్ కార్యదర్శికి ఈ నోటీస్ జారీ చేసిన విషయాన్ని చెప్పాం. అండర్ సెక్షన్ 5 ఆఫ్‌ది ఎన్విరాన్‌మెంట్ (ప్రొటక్షన్) ఏక్ట్ 1986 తేది: 05.09.2023 తో నోటీస్ జారీ

# అంగట్లో ఆదివాసీలు...!

(మొదటి పేజీ తరువాయి..)

-ఆదివాసీల శ్రమ దోపిడి

భద్రాచలం ఏజెన్సీ అనగానే గుర్తొచ్చేది ఆదివాసీలు. రెక్కాడితే గాని డొక్కాడని సామాన్య పేదలు వీరు. నిత్యం ఏదో ఒక పని చేస్తూ కనిపిస్తుంటారు. కానీ శ్రమకు తగ్గ కూలి రాక సతమతమవుతుంటారు. వీరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు అక్రమాలకు తెలిపారు. భద్రాచలం కేంద్రంగా కొందరు ఏజెంట్లు ఆదివాసీల అమ్మకాలకు, ఆదివాసీల అక్రమ రవాణాకు నడుం బిగించారు. అయినప్పటికీ ఏ ఒక్క అధికారి ఆదివాసీల శ్రమ దోపిడీకి అడ్డుపెట్టిన నాథుడే లేకుండా పోయారు.

-భద్రాచలం పట్టణ కేంద్రంగా దందా...

భద్రాచలం పట్టణం కేంద్రంగా నాలుగు రాష్ట్రాల కూడలిగా మ్యాన్ సప్లయింగ్ కేంద్రాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. ఒక్క భద్రాచలంలోనే 50 మంది ఏజెంట్లు దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఆదివాసీలను అక్రమంగా రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. వీరంతా కూలీకి పోతున్నారని చెబుతున్నా, కార్మికుల వివరాలు కార్మిక శాఖ వద్ద లేకపోవటం గమనార్హం. అసలు మ్యాన్ సప్లయింగ్ కేంద్రాలకు ఏజెన్సీ ప్రాంతంలోనే అనుమతి లేదు. అంతా చట్ట విరుద్ధమే. కళ్ల ముందే ఈ తంతు జరుగుతున్నా నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు వస్తున్నాయి. జాతి వారసత్వ సంపదగా భావించే ఆదివాసీలను అక్రమంగా రవాణా చేస్తున్నా, శ్రమ దోపిడీకి గురౌతున్నా, దగాకు లోనవుతున్నా పట్టించుకునే నాథుడే కరువవటం శోచనీయం. వాస్తవానికి మ్యాన్ సప్లయింగ్ కేంద్రం నిర్వహించాలంటే లేబర్ ఆఫీస్‌లో అనుమతులు పొందాల్సి ఉంది. కార్మికుల ఫోటోలు, వారి ఆధార కార్డులు, వారి అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసి రిజిస్టర్‌లో పొందుపరవాల్సి ఉంది. అంతేకాకుండా కార్మికులను పంపుతున్న రాష్ట్రాల్లోని కాంట్రాక్టర్లు, వారి ఫోన్ నెంబర్లు అన్ని అధికారులకు సమర్పించాలని, కేవలం 90 రోజులకు మాత్రమే వారిని పంపించాలి. ఇదంతా మైదాన ప్రాంతాల్లో కానీ ఏజెన్సీలో మ్యాన్ సప్లయింగ్ కేంద్రాలకు ఎటువంటి అనుమతులు ఉండవు. 1/70 చట్టం అమలులో ఉన్నందున ఇక్కడ అనుమతులు అధికారులు ఇవ్వరు. కానీ ఏజెంట్లే స్వయంగా తమ ఇళ్ల వద్ద ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇంటి వద్దనే కొన్ని షెడ్లు నిర్మించి, అందులో వలస ఆదివాసీలకు మాయమాటలు చెప్పి తీసుకొస్తున్నారు. వారికి మంచి భోజనం, ఇతరత్రా తాయిలాలు ఇచ్చి మాయమాటలతో ఎటువంటి వివరాలు లేకుండానే కర్నాటక, హైదరాబాదు, కోల్‌కత్తా, చెన్నై వంటి నగరాలకు పంపిస్తున్నారు. ఒక్క కార్మికునికి ఇచ్చే కూలి అసలు తెలియనివ్వటం లేదని తెలిసింది. ఏజెంట్లు, కాంట్రాక్టర్ల మధ్యే ఆ సంప్రదింపులు, ఒప్పందాలు ముందస్తుగా జరుగుతాయని సమాచారం. ముందాగానే కాంట్రాక్టరు నుంచి ఏజెంటు ఆదివాసీల అందరిపైనా పని రోజులను బట్టి 50 శాతం కూలీ తన ఖాతాలో వేయించుకుంటాడని, అక్కడ పని పూర్తయ్యాక మిగిలినవి ఏజెంటు ఖాతాలోకి వచ్చి చేరిపోతాయని తెలిసింది. పని అయిపోయాక వారు తిరిగి వస్తే ఏజెంట్లు, చేసిన పనిదినాలకు కుదించి వారికి వచ్చే వేతనంలో తాను 40 శాతం వరకు ఏజెంట్లు మింగేస్తున్నారని తెలిసింది. ఇదెక్కడి న్యాయమని అడిగిన కొందరు ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిసింది. ఇక పనికి వెళ్లిన వారు అక్కడ గాయపడితే కాంట్రాక్టర్ నుంచి లక్షల్లో వసూలు చేసి గాయపడిన వారికి వేలల్లో ఇచ్చి మిగిలినవి కూడా స్వాహా చేస్తారని ప్రచారంలో ఉంది. ఆదివాసీల అక్రమ రవాణాపై గతంలోనే పలువురు ఆదివాసీ సంఘ నేతలు ఇతర రాజకీయ పార్టీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఏమాత్రం ప్రయోజనం లేకపోవడం గమనార్హం. ఆదివాసీలను అక్రమంగా రవాణా చేసే కొందరు భద్రాచలంలో కేవలం అతి కొద్ది సంవత్సరాల్లోనే కోట్లకు పడగలెత్తటం గమనార్హం. భద్రాచలంలో సుమారు 50 మంది ఏజెంట్లు ఉన్నట్లు వినికిడి. ఎటువంటి అనుమతులు లేకుండా ఆదివాసీలను మభ్యపెట్టి మాయ చేసి, వారి అవసరాలు, కష్టాలకు ఆసరాగా తీసుకుని ఏజెంట్లు వారిని కాంట్రాక్టర్లకు అమ్మేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఈ అమానవీయమైన చర్యలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

-ఆదివాసులను అక్రమంగా తరలిస్తున్నారు

-తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాచలం



భద్రాచలం కేంద్రంగా ఆదివాసీల అక్రమ రవాణా సాగుతోంది. ఆదివాసీలు శ్రమ దోపిడికి గురవుతు న్నారు. కొందరు ధరలు ఈ పనికి పూనుకొని కాంట్రా క్టర్లకు ఆదివాసీలను అప్పగించి కమిషన్లను పొందుతు న్నారు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుంటున్నారు. దీనిపై గతంలోనే పోరాటాలు చేసాం. అధికారులకు విన్నవించాం. అయినా ప్రయో జనం లేకుండా పోయింది.

-భద్రాచలంలో మ్యాన్ సప్లై కేంద్రాలు

-పి.తిరుమలరావు, న్యాయవాది, భద్రాచలం



భద్రాచలంలో దాదాపు 50 మందికి పైగా ఏజెంట్లు ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా భద్రాచలంలో మ్యాన్ సప్లై కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ఇకనుంచి సుదూర ప్రాంతాలకు ఆదివాసీలను తరలిస్తున్నారు. వారి చేత వెట్టిచాకిరి చేపిస్తున్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదు. ఆదివాసుల శ్రమతో కొందరు మ్యాన్ సప్లై ఏజెంట్లు కోట్లకు పడగలెత్తారు. అధికారులు ఇకనైనా విచారణ నిర్వహించి ఇటువంటి చర్యలను అడ్డుకోవాలి.

# ప్రభుత్వమే పద్ధతి తప్పింది

(మొదటి పేజీ తరువాయి..)

అయింది. ఈతేదీ నుంచి 15రోజుల్లో కనుక సరయిన సమాధానం చెప్పకపోతే చట్టపరిధిలో చర్యలు తప్పవని కాస్త కఠినంగానే హెచ్చరించారు కదా. దీని ప్రకారం 20.09.2023 కల్లా తెలంగాణా సర్కార్ సమాధానం చెప్పాల్సి ఉంది. ఈరోజుకి అది జరిగి 5 మాసాలు పూర్తయింది. మరి ప్రస్తుత పరిస్థితి ఏమిటో తెలియడం లేదు. డిసెంబర్ మొదటి వారంలో బీఆర్ఎస్ సర్కార్ గద్దె దిగింది. తదుపరి కాంగ్రెస్ సర్కార్ ఈ పర్యవసానంమీద దృష్టి పెట్టిందా లేదా. ఏమో వెబ్‌సైట్‌లో మాత్రం వివరాలేవీ పెట్టలేదు. ఈనేపథ్యాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకుందాం.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో నలగుతున్న వివాదం

పర్యావరణ అనుమతులేవీ లేకుండానే సీతమ్మసాగర్ రిజర్వాయర్ పనులు కొనసాగిస్తున్నారని గతంలో తెల్లం.నరేష్ మరికొందరు ఎన్‌జిటి సదరన్ జోన్ చెన్నయ్ ట్రిబ్యునల్లో ఓపి నెంబర్: 27/2023 ద్వారా కేసు వేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఇంజంక్షన్ ఆర్డర్ ఇస్తూ అదే సమయంలో వాస్తవాలు తెలుసుకోవడానికి ట్రిబ్యునల్ 23.05.2023న ఒక నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి 07.07.2023న న్యాయస్థానానికి నివేదిక ఇచ్చింది. అందులో విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. బాధ్యతగల ఉన్నతస్థాయి ఇరిగేషన్ ఇంజనీర్లే ఇలాంటి బహుళార్ధకసాధక మెగా సాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని తేలడం ఆశ్చర్యకరం. ఇంతకీ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక చూద్దాం.

కేంద్ర ప్రభుత్వ అఫిడవిట్‌లో విస్తుపోయే అంశాలు :

ఓపి నెంబర్: 27/2023 లో మినిస్ట్రీఆఫ్‌ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయిమేట్‌ఛేంజ్ తరపున "సైంటిస్ట్-ఎఫ్" హోదాగల తరుణ్‌కత్తుల అనేవారు 07.07.2023 తేదీన ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. మొత్తం 12 పారాల్లో వారు ప్రధానంగా చెప్పిందేమంటే భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లె వద్ద నిర్మింపతలపెట్టిన సీతమ్మసాగర్ బ్యారేజ్ విషయంలో ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ నోటిఫికేషన్-2006 (ఎమెండ్‌మెంట్స్) లోని నిబంధనలన్నీ గాలికొదిలేశారని చెప్పారు. ఇలాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణాలప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా "టెర్మ్‌ఆఫ్‌రిఫరెన్స్" అనేది మంజూరు ఇస్తుందని, అదే విధంగా ఇక్కడ కూడా 29.06.2022 న టిఓఆర్ ఇవ్వగా, కేవలం ఈ ఆర్డరే సమస్తం అనుకుని ఇరిగేషన్ శాఖ దారితప్పిందని ఎద్దేవా చేశారు. అసలు ఈ టెర్మ్‌ఆఫ్‌రిఫరెన్స్ నే "సెటైసైడ్" చేయమని రాయడం కెసిఆర్ సర్కార్ నిర్లక్ష్యానికి అద్దం పడుతూ అప్రదిష్ట తెచ్చిపెడుతున్నది. పరిస్థితి తీవ్రతను తెలియపరుస్తున్నది. అంతేకాదు ఈ కమిటీ మరిన్ని విశేషాలను ప్రస్తావించింది.జూలై-2022 లో సంభవించిన వరద తీవ్రతని ఈసందర్భంగా గుర్తుచేస్తూ రూల్స్‌ప్రకారం లేనప్పుడు ఈ ప్రాంతపు ప్రజలు-అడవులు-జంతుజాలం-పర్యావరణం ఇలా అన్నింటికీ అనర్థం తప్పదని అభిప్రాయపడ్డారు. పైగా ఇందులో అంతర్రాష్ట్ర వివాదాలకు దారితీసే ప్రమాదమున్న ప్రాజెక్ట్ కాబట్టి ఖచ్చితంగా కేంద్రప్రభుత్వ అనుమతులన్నీ అనివార్యమన్నారు.ప్రాపొనెంట్ వైడ్ ప్రపోజల్ నెంబర్: ఐఎ/టిజి/ఆర్‌ఐవి/251367/2022 తేది:13.01.2022 ప్రకారం జారీ కాబడిన "టెర్మ్స్ఆఫ్‌రిఫరెన్స్" లో ఈఐఎ స్టడీ నిర్వహించి.,ఆపైన సీతమ్మసాగర్ బ్యారేజ్.,320 మెగావాట్ల హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉండగా, వీటిని తెలంగాణా రాష్ట్ర ఇరిగేషన్ ఉన్నతాధికారులు పూర్తిగా విస్మరించినట్లు ఆ అఫిడవిట్‌లో స్పష్టంచేశారు. 25నుంచి30శాతం పనులు కూడా కానిచ్చినట్లు ఆరోపించారు. ఇది ఈఐఎ-2006 చట్టాన్ని ధిక్కరించడమేనని అభిప్రాయపడ్డారు. దీనిపై ఇప్పటికే తెలంగాణా నీటిపారుదలకు షోకాజ్ నోటీస్ జారీచేశామని, ఆ అంశాలను పరిగణలోకి తీసుకుని కట్టు తప్పిన ఇరిగేషన్‌మీద తగు చర్యలు తీసుకోవాలని కూడా ఈ అఫిడవిట్‌లోని 13 వ పారాలో ట్రిబ్యునల్‌ని వారు కోరడంతో పరిస్థితి తీవ్రత ఎంత ఉన్నదో కనిపిస్తుంది. 05.09.2023 తేదీనుంచి 15రోజుల గడువు విధించింది కేంద్ర పర్యావరణ అటవీశాఖ. మరి ఆ తర్వాత తెలంగాణా ఇంజనీర్లు దానికి ఎలా స్పందించారో ఇంకా తెలియరాలేదు. ఈలోగా ఎన్నికల హడావిడి కాబట్టి సమాధానం ఇచ్చి ఉండకపోవచ్చు.

ఇన్ని విఘ్నాలమధ్య సీతమ్మసాగర్ బ్యారేజ్-సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ఎత్తిపోతల పూర్తయ్యేదెప్పుడో ? 2.73లక్షల హెక్టార్లు సాగయ్యేదెప్పుడో ? కాలమే సమాధానం చెప్పాలి. ఐతే ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు గత ప్రభుత్వపు ఇరిగేషన్ పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నది. అన్నింటా అవినీతి జడలువిప్పుకుని డాన్స్ చేసినట్లు స్వయంగా నీటిపారుదలశాఖా మాత్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డే ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇంతటి ప్రిస్టేజియస్ ప్రాజెక్ట్ విషయంలో పూర్వపు ప్రభుత్వం ఇంత నిర్లజ్జగా ఎందుకు వ్యవహరించిందో అర్థంకాదు. పర్యావరణ అనుమతులు రాకుండానే, రూ.కోటానుకోట్ల ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేశారో చెప్పాలి. ఇప్పటిదాకా పెట్టిందంతా వృధానే కదా. మిగిలిఉన్న పర్యావరణ అనుమతులు వచ్చేదెప్పుడో ? ఈ రిజర్వాయర్ ముందుకు సాగేదెప్పుడో ? హైడెల్‌పవర్ ఉత్పత్తి అయ్యేదెప్పుడో ? ఏమో.,ఇదంతా మానవమాత్రులకు అర్థంకాదు. ఇంకో కొసమెరుపేమంటే.,దుమ్ముగూడెం నుంచి సత్తుపల్లి ట్రంక్ దాకా మధ్యలో ఉన్న అత్యంత శక్తివంతమైన మోటార్లు పనిచేయడానికి సీతమ్మసాగర్ బ్యారేజ్ నుంచి జనరేట్ అయ్యే పవర్‌నే వాడాలనుకున్నారట.

# పార్లమెంట్ ఎన్నికల వేళ బదిలీలు

## -తహిసిల్దార్, సిఐ, ఎంపీడీఓ బదిలీ

చర్ల ప్రభాతవార్త:




గత అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ కమీషన్ పెద్ద ఎత్తున బదిలీల ప్రక్రియ చేపట్టింది. ఎన్నికలు ముగిసిన రెండు నెలల అనంతరం మళ్లీ పార్లమెంట్ ఎన్నికల నగరా మోగడంతో మళ్లీ బదిలీల ప్రక్రియ షురూ అయ్యింది. గత బదిలీల్లో భాగంగా చర్ల మండలానికి తహసిల్దార్ వచ్చిన అనంత రామకృష్ణ, సిఐ బూర రాజగోపాల్ ఆదివారం బదిలీ అయ్యారు. వారితో పాటు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ కూడా బదిలీ అయ్యారు. తహసిల్దార్ అనంత రామకృష్ణ హన్మకొండకు బదిలీకాగా సిఐ రాజగోపాల్ వరంగల్‌లోని అనంతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బదిలీ అయ్యారు. ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ మహబూబాబాద్‌కి బదిలీ అయ్యారు. ఎన్నికలకు ముందు ఇంచార్జి తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన భరణిబాబు ఎన్నికల సమయంలో డిప్యూటీ తహసిల్దార్ బాధ్యతలు నిర్వహించి తాజా ఆదివారం అనంత రామకృష్ణ నుండి తహసిల్దార్(ఎఫ్ఏసి)గా బాధ్యతలు చేపట్టారు. చర్ల ఎస్ఐ ఇక్కడ విధులు నిర్వహించి పదోన్నతిపై కొత్తగూడంలో ఎస్‌బి(సిఐ) బాధ్యతలు నిర్వహిస్తున్న రాజువర్మ మరోసారి సిఐ ఇక్కడకు వచ్చే అవకాశం ఉందని సమాచారం.



## ఈఐడీ బాంబ్ పేలి జవాన్‌కు తీవ్రగాయాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈఐడీ పేలుడులో గాయపడిన జవాన్‌ను నెల్లూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుండి సమీపంలోని దంతేవాడ జిల్లా ఆసుపత్రికి మరింత మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్ సహాయంతో రాయపూర్ తరలించారు.

# ఇంకా ఊపు తగ్గని ఉగ్రరూపం...!

**అదనపు కలెక్టర్ చేసిన దాడుల నుండి తేరుకోని గ్రామస్తులు**

**మళ్ళీ గుడిసెలు వేసుకుంటున్న మేడారం గ్రామస్తులు**

**మా బ్రతుకు దెరువు కూర్చారని ధ్వజం**

**స్థానికులపై అధికారుల దౌర్జన్యం**

**ఏంటని కొట్లాటకు దిగిన వైనం**

**అడ్డుకున్న పోలీసులకు బ్రతుకు దెరువు చెప్పాలని ప్రశ్నించిన మహిళలు**

**ఖచ్చితంగా దుకాణాలు ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పిన గ్రామస్తులు**

**సీతక్క వచ్చి ఆపుతుందో పోలీసులు అడ్డుకుంటారో చూస్తాం**

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారంలో గుడిసె వాసుల ఆగ్రహాజ్వాలలు ఇంకా తగ్గలేదని అనిపిస్తుంది. శనివారం రోజు రోడ్డుకు ఇరువైపులా వేసిన దుకాణాలను అధికారులు జేసీబీలతో ధ్వంసం చేసిన విషయం విధితమే. ఈ సంఘటన నుండి తేరుకోకముందే మళ్ళీ తాజాగా ఆదివారం భారీ ఎత్తున



మహిళలు, యూత్ సంఘం సభ్యులు, పూజార్లు దుకాణాలను వేసుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడికి పోలీసులు దిగారు. జిల్లా అధికారులు కూడా చేరుకుని స్పెషల్ పార్టీ పోలీసులను మొహరించారు. ఇక్కడ గుడిసెలు వేసుకోవద్దని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఆదేశాలు చేసి నాలుగు రోజుల ముందే నోటీసులు జారీ చేశామని తెలిసిందన్నారు. అయినప్పటికి ఇంకా మీరంతా ఊపు తగ్గని ఉగ్రరూపంలో ఉన్నట్లుంది అని పోలీసు అధికారులు అన్నారు. ఈ క్రమంలో పనులు చేసే మహిళలు అంతా ఒక్కసారిగా పోలీసు లను చుట్టుముట్టారు. సీతక్క చెప్పిందని అదనపు కలెక్టర్ చెప్పడం ఏమిటి ? ఆ సీతక్కను రమ్మనండి .. అప్పుడే మేమేంటో ఆమెతో మాట్లాడు కుంటాం అని పోలీసులతో చెప్పారు.

**-గుడిసెలు కూలిస్తే ఊరుకోం**

జాతరలో దుకాణాలు పెట్టుకుని పొట్టకూటి కోసం పైసో పరకనో సంపాదించు కుంటున్నాం. అలాంటి మా గుడిసెలను కూలిస్తే ఊరుకోమని మహిళలు అంతా గట్టిగా నొక్కి చెప్పడంతో పోలీసు అధికారులు ఆశ్చర్య పోయారు. సంయ మనం పాటించాలని అప్పుడే మీకు న్యాయం జరుగుతుందని పోలీసు అధికారులు అనడం హస్యా స్పదంగా ఉందని మహిళలు అన్నారు. అంతే కాకుండా చినడానికి తిండి లేకుండా పస్తులు ఉంటూ దుకాణాలు అమ్ముకుం టున్న తమపై ఇంత ఘో రంగా విరు చు కుపడు తున్నారని మహిళలు అన్నారు.



ఇప్పటికైనా మాకు ఏదో ఒక దారి చూపమని పోలీసు లతో అన్నారు. అప్పుడే మేము సంయ మనంగా ఉంటాము .. అని తెలపడంతో జిల్లా పోలీసు అధికారులు ఏదో ఒక దారి దొరు కుతుందని సమ్మక్క సారలమ్మ తల్లుల దయ వల్ల రెండు, మూడు రోజుల్లో ఏదో ఒక జవాబు వస్తుందని అన్నారు.

# వాడ వాడన కుక్కలు.. కోతుల స్వైరవిహారం..!

**- బెంబేలెత్తుతున్న ప్రజలు**

**- పట్టించుకోని అధికారులు**

*జనగామ టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని వాడ వాడన కుక్కలు, కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. జనగామ పట్టణంలోని వీధులలో కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో కాలనీవాసులు బెంబేలెత్తి పోతున్నారు. జిల్లాకేంద్రంలోని ప్రజలు కోతుల బెడ దతో ఒంటరిగా బయటకు వెళ్లాలంటే మహిళలు, పిల్లలు భయాందోళనలు చెందుతున్నారు. ఇండ్లలోని ప్రజలు ఏకొద్దిగా ఏమరు పాటుగా ఉన్నా నేరుగా ఇంట్లోకి ప్రవేశించి నిత్యావసర సరుకులు, వండిన వంటపదార్థాలు పట్టుకొని పోవడం పరిపాటిగా జరుగుతుందని, వాటిని అడ్డుకునే ప్రయత్నం ఏంచేసినా మూకుమ్మడిగా దాడులకు దిగుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రోడ్లపై నడుచుకుంటు వెళ్లేవారి వద్ద ఏవైనా సరుకులు కానీ, తినుబండారాలు ఉంటే వారిపై



దాడిచేయడం జరుగుతుందని ప్రజలు వెల్లడిస్తున్నారు. కోతులు వస్తున్నాయంటేనే ఇండ్లలోని మహిళలు, పిల్లలు తలుపులు గడియపెట్టు కుని బిక్కు బిక్కు మనుకుంటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని వాపోతున్నారు. కోతుల బెడద ఓవైపు ఉండగా కుక్కల బెడదతో ప్రజలు హడలెత్తి పోతున్నారు. జనగామ పట్టణంలోని 26, 27వార్డులలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగు తుండడంతో పాటు రోడ్లపై వెళ్లే వారి వెంబడి పడడంతోపాటు వాహనదారులను సైతం ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. తెల్లవారిందంటే చాలు రోడ్డుపై వెళ్లాలంటే చిన్నా పెద్దా కూడా కుక్కల దాటికి భయాందోళనలు చెందుతున్నారు. కుక్కలను పెంచుకునే వారు వాటికి ఏదో ఒక వ్యాధి సోకడంతో వీధులలో విడిచిపెట్టడం పరిపాటిగా తయారైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇంట్లో పెంచుకునే కుక్కలు సైతం వీధులలో ఎక్కడపడితే అక్కడ తిరుగుతూ రోడ్డునపోయే వారివెంబడి పడుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కాగా, జనగామ జిల్లాకేంద్రంలో ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా కోతులు, కుక్కలు తిరుగుతున్నా కూడా అధికారులకు పట్టింపు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై మున్సిపల్ సిబ్బందికి విన్నవించినాకూడా ఎటువంటి చర్యలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని పట్టణంలో పెరిగిపోతున్న కుక్కలు, కోతుల బెడద నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రతి ఒక్కరు కరాటేపై ప్రావీణ్యతను పెంచుకోవాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

సమాజంలో ప్రతి ఒక్క యువతీ యువకులు కరాటపై మక్కువను పెంచుకొని నేర్చుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుందని సినిమా హీరో సుమన్ అన్నారు. చోటోఖాన్ జపాన్ కరాటే వారి ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో నేషనల్ ఇన్నోవేషన్ కారంటే చాంపియన్ షిప్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే వలన శారీరక దృడత్మమే కాకుండా సమాజంలో జరుగుతున్న చెడు మార్గాలను వ్యతిరేకించడానికి ఉపయోగ పడుతుందని, వ్యక్తిగతంగా కూడా కరాటే ఎంతో ఆత్మరక్షణకు తోడ్పాటు ఇస్తుందని అన్నారు. విద్యార్థి దశ నుండే కరాటేను నేర్చుకుంటే ఎంతో ప్రయో జనం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యా యులు, యువకులు, కరాటేను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి ఒక్కరు కరాటేను ఆదరించా లని వయసుతో నిమిత్తం లేకుండా నేర్చుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకులు రచ్చ శ్రీనుబాబు, పాలాయి రవి, రమేష్, భవానిచంద్‌లతో పాటు పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, స్థానిక డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారి సింగిరి కొండ మాధవశంకర్ పాల్గొన్నారు.

**బహుమతులు పంపిణి చేసిన ఎమ్మెల్యే దొంతి....**

కరాటే పోటీలలో ప్రతిభ చూపిన చిన్నారులకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బహు మతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే శారీరక దారు ఢ్యంతో పాటు ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక్కరు కరాటేను నేర్చు కోవాల్సిన అవసరం ఉందన్నారు. నర్సంపేటలో కరాటే పోటీలు నిర్వహించడం ఎంతో అభినంద నీయమన్నారు. ఆయనతో పాటు నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమం ఆన్‌లైన్ ఫారమ్‌ల డబ్బులకు నోచుకోని ఆపరేటర్‌లు

**రెండు నెలలు కావస్తున్న డబ్బులు చెల్లించరా?**

**ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామాల ఆన్‌లైన్ ఆపరేటర్‌లు**

**పట్టించుకోని మండల స్థాయి సంబంధిత అధికారులు**

*వెంకటాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :*



ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన ఆపరేటర్‌లకు డబ్బులు చెల్లించక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. తమకు ఆన్‌లైన్ ఫాం డబ్బులు చెల్లించండని ఆపరేటర్ లు కోరినప్పటికీ ఇంత వరకు చెల్లించడం లేదని వారు ఆవేదన చెందు తున్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను, ఎంపీఓను, ఎంపీడీఓను, తహసీల్దార్‌ను అడిగిన పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు. వెంకటాపూర్ మండలంలో 23 గ్రామపంచాయతీ ల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను తెలుసు కునేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఒక్క వెంకటాపూర్ గ్రామంలోనే సుమారు 2500 దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని 23 గ్రామ పంచాయతీ ల్లో సుమారు 20 వేలకు పైగానే ప్రజా సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందుకోసం ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఆన్‌లైన్ ప్రక్రియ చేసేందుకు అప్పగించారు. ఇందుకోసం ఒక్కో దరఖాస్తును ఆన్‌లైన్ చేసేందుకు రూ. 15 లు చెల్లిస్తామన్నారు. ఒక్క వెంకటాపూర్ గ్రామంలోనే ఆపరేటర్‌లకు రూ. 25 వేల వరకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫాంల ఆన్‌లైన్ డబ్బులు చెల్లించాలని ఆపరేటర్‌లు కోరు తున్నారు.

# పేదలను ఆదుకోవడం తుడుందెబ్బ లక్ష్యంగా సేవలు

**-గంగారంలో మృతుని కుటుంబానికి చేయూత**

*మేడారం, ప్రభాతవార్త :*



పేదలను ఆదుకోవడం తుడుందెబ్బ మండల కమిటీ లక్ష్యమని మండల అధ్యక్షుడు మోకాళ్ళ సురేష్ అన్నారు. మండలంలోని గంగారంలో ఇటీవల జార సమ్మయ్య మృతి చెందాడు. అతని కుటుం బాన్ని పరామర్శించారు. మండల కమిటీ అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ .. ఈ కుటుంబానికి 75 కిలోల బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండలంలోని ఏ గ్రామంలో పేదల ఇండ్లలో సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరిస్తామని అన్నారు. తుడుందెబ్బ మండల కమిటీ పేదల కోసమే పనిచేస్తుందని అన్నారు. ఏ సమస్య ఉన్నా పేద కుటుంబాల ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాలం విక్రం, ములుగు జిల్లా కార్యదర్శి గౌరబోయిన మోహన్‌రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్‌రావు, డివిజన్ ఉపాధ్యక్షుడు కోరం రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొప్ప స్వామి, సహాయ కార్యదర్శి ఇర్ప నర్సింగరావు, గ్రామ పెద్దలు ఊకే రామయ్య, మండల ఉపాధ్యక్షుడు వజ్జ నవీన్, ఉన్నారు.

# సినీ హీరో సుమన్‌ను సన్మానించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

నాలుగు దశాబ్దాల సినీ దిగ్గజం దాదాపు 700 సినిమాలు 10 భాషల్లో నటించిన సినీ నటుడు కేసరి సుమన్‌ను హన్మకొండలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, సామాజిక వేత్త ఇ.వి.శ్రీనివాస రావు, న్యాయవాది యర్రంశెట్టి రాఘవరావు, శ్యామల గణేష్‌లు పూల మొక్కతో ఆహ్వానించి తిరుమల శాలువాతో సత్కరించి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహూ కరించారు. మహేందర్‌గౌడ్, ధనుంజయ గౌడ్, గుండం శ్రీనివాస్, ప్రమోద్, ప్రనీత్, రవీందర్‌గౌడ్ తది తరులు ఉన్నారు.






# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





## ఘనంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం పుణ్య క్షేత్రంలోని వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయం ట్రస్ట్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నగర సంకీర్తన, పంచామృత అభిషేకం, హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, కార్యదర్శి కృష్ణయ్య, కోశాధికారి ఇల్లేందుల వెంకటేశ్వరావు, చారుగుళ్ల నాగభూషణం, పుల్లారావు, చింతల వినోద్‌కుమార్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి అద్దంకి శ్రీనివాస మూర్తి, బ్రహ్మ దేవర విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## మాధవరెడ్డి ఔదార్యం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



శనివారం తెలియని వాహనదారుడు ఆవు దూడ కాలుని తొక్కించడంతో దూడకు కాలు విరిగింది. అది గమనించిన ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి చలించి ఆ దూడకు శనివారం వెటర్నరీ డాక్టర్ ప్రథమ చికిత్స చేయించారు. ఆదివారం వెంకటేశ్వర కాలనీ మొదటి వీధిలో ఆవు దూడ ప్రత్యక్షమై ఎండలో నిల్చోని ఉంటే, మాధవరెడ్డి స్పందించి వాటికి త్రాగు నీరు ఏర్పాటు చేశారు. అలాగే పంచాయతీ వారైనా స్పందించి గోశాలకు తరలించాలని లేదా ఆవు యజమాని ఆ ఎండలో ఉన్నటువంటి ఆవుని దూడని తీసుకొని వెళ్లే విధంగా ప్రచారం చేయాలని కోరారు.

## భద్రాద్రి రామయ్య సేవలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యలు దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



## 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివారం భద్రాచలం సీపీయం కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, ఇఫ్టు, కార్మిక సంఘాలు, కాంగ్రెస్, సీపీయం, సీపీఐ, టీడీపీ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, ముస్లీం, మైనార్టీ, సామాజిక వర్గాలు, హోటల్ ఓనర్స్ అసోసియేషన్, ప్రజాసంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీడీపీ రాష్ట్ర నాయకుడు ఎస్కె అజీమ్‌లు మాట్లాడుతూ .. కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోడీ అవలంభిస్తున్న విధానాల కారణంగా దేశవ్యాప్తంగా ఈ నెల 16న అందరం ఐక్యంగా భారత్‌బంద్‌ను నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యాత్రికులకు గాయాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు యాత్రికులకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి .. దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారికి దర్శించుకోవడానికి భద్రాచలం నుండి 8 మంది భక్తులు ఆటోలో పర్ణశాల వచ్చి స్వామి వారి దర్శనం చేసుకుని తిరిగి భద్రాచలం వెళ్ళే క్రమంలో పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద భద్రాచలం వైపు మూలమలుపు తిరుగుతుండగా వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్తున్న కారు వెనుక నుండి ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న 8 మంది యాత్రికులకు గాయాలు అయ్యాయి. అందులో సుబ్బు, సుబ్బారావు, ఇబ్రహీం అనే ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించి ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి మొండిచేయి

**-పీడీఎస్‌యు ఆధ్వర్యంలో భద్రాచలంలో కేంద్రంలో నిరసన**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు పిలుపునిచ్చిన సందర్భంగా భద్రాచలం కేంద్రంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 7.75 శాతం బడ్జెట్ కేటాయించడానికి అంటే అక్షరాల రూ.21వేల కోట్లను కేటాయించడాన్ని నిరసిస్తూ ఆదివారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని వారన్నారు. విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయకముందే ప్రభుత్వము మరో మారు బడ్జెట్‌ని సమీక్షించుకొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, విద్యాశాఖ మంత్రిని తొందరలో నియమించి ప్రభుత్వ విద్యార్థుల పక్షాన తమ విధివిధానాలను తెలియ జేసుకోవాలని వారు కోరారు. పీడీఎస్‌యు నాయకులు పవన్, సాయి, కృష్ణ, అశోక్, కార్తీక్, అఖిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## తూటికుంట్ల సర్పంచ్, పాలకవర్గ పదవీ విరమణ సన్మానం

*బోనకల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



తూటికుంట్ల గ్రామంలో సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, పాలకవర్గ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ ఐదేండ్ల కాలంలో సర్పంచ్ చాలా అంకిత భావంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పాలక వర్గం సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో ఉంచే దానికి నిర్విరామంగా కృషి చేశారు. తాగునీరు, కరోనా కష్టకాలంలో పారిశుధ్యం, ప్రజల ఆరోగ్యానికి సంబంధించినటువంటి అనేక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. గ్రామంలో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా వారికి రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంట్ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రజలకు ఈ ఐదు సంవత్సరాలు నిర్విరామంగా కృషి చేసినటువంటి సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, మరియు ఉప సర్పంచ్ కొండలరావు, పాలకవర్గ సభ్యులను ఎంపిపి కంకణాల సౌభాగ్యం, గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి తాళ్లూరి గోపి, వివిధ పార్టీల నాయకులు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో కళాజాత బృందాల ప్రదర్శన

*బోనకల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రాయన్నపేట, చొప్పకట్లపాలెం, చిన్నబీరవల్లి, లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ప్రజలకు అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత కార్యక్రమాలను కోటి ళాబృందంతో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కళాబృందం వారు పాటలు, నాటికలు ద్వారా ప్రజలకు, గర్భిణులకు, బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు అంగన్‌వాడీ సెంటర్ల ఉపయోగాలు వాటిలో అందుతున్నటువంటి సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫర్ట్ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ బోనకల్ మండలంలోని ఐదు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను సన్‌టివి, చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మండలంలోని ఐదు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అమ్మఒడిలాంటి బడి మన అంగన్‌వాడీ అంటూ అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే సేవల గురించి కళాజాత బృందం చేత ఈ ఐదు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహంచడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజల బడ్జెట్

### కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి

*బోనకల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



మూడో శాసన సభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమం, మధ్య తరగతి ప్రజల ఆశలు తీర్చే బడ్జెట్ అని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు కూడా బడ్జెట్‌లో 50వేల కోట్ల పైగా బడ్జెట్‌లో కేటాయించడం ఆనందకరమని కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు తెలిపారు. ఎస్సి, ఎస్టి, మైనార్టీ, బిసిల ప్రగతి కోసం సుమారు 70వేల కోట్ల బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి బలహీన వర్గాల ప్రజల కోసం ఎంతకృషి చేస్తుందో అర్థం అవుతుందన్నారు. భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు చేసి పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజల కష్టాలు తీర్చడానికి బడ్జెట్‌లో ఈ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. దీని ద్వారా మల్లు భట్టి విక్రమార్క పేదల పక్షాన నిలబడి పోరాడి వారి జీవితాలను సంతోషంగా చూడాలనే విధానం అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాల పెంపొందించే విధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించిన మల్లు భట్టి విక్రమార్కకు ప్రజల తరుపు న ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేకపూజలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*



శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పన దినోత్సవం సందర్భంగా ఆదివారం జనగామ పట్టణంలోని స్థానిక శ్రీ నగరేశ్వరి వాసవి కన్యకాపరమేశ్వరి సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఉదయం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకముతోపాటుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన కార్యదర్శి బుద్ద రమేష్ ఆధ్వర్యంలో పూజారులు ప్రసాద్‌శర్మ, నరసింహప్రసాద్ ఈశ్వర్ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, నరసింహారావు, బుస్సా లింగంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాను రద్దుచేసి న్యాయం చేయండి

### - అధికారులను వేడుకుంటున్న బాధితులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*



గత అనేక సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని సాగుచేసుకుంటు జీవనం సాగిస్తుండగా పక్క రైతులు అక్రమంగా పట్టాచేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని గోవర్ధనగిరి గోపాలస్వామి గుట్ట సమీపం లోని 227సర్వేనంబర్‌లో ముసిపట్ల ఎల్లయ్య 2ఎకరాలు, చిలువేరు రేణుక 30గుంటలు వీరి ఇద్దరికి సంబంధించిన భూమిని అదేగ్రామానికి చెందిన వల్లెపు గట్టయ్య, వల్లెపు మల్లయ్య, వల్లెపు ఆగయ్య వల్లెపు కిష్టయ్య తమ ఆదీనంలో ఉన్న భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఇదేమని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బాధితులను బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. అదేవిధంగా చిలువేరు రేణుక సాగుచేసుకుంటున్న 30గుంటల భూమిలో వరి పంటను ధ్వంసం చేశారని బోరున విలపించారు. ఇదేవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## ప్రచార రథాన్ని ప్రారంభించిన మనోజ్‌రెడ్డి


*చిల్కూర్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి కొండాపూర్ గ్రామాల మధ్య కొలువైన సమ్మక్క సారలమ్మ కు ఈనెల 21నుంచి 24వరకు జరుగుతున్నటువంటి మినీ మేడారం జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, ప్రచార రథాన్ని జాతర చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా అమ్మవార్ల గద్దెలకు అలంకరణకు రంగులను బాపిరాజు సహకారం అందించారని తెలిపారు. అనంతరం మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాల నుంచి అధికసంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు తీసుకోవాలని జాతరను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, పుట్టరాజు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

*పాలకుర్తి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కుల దేవత అయిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పాలకుర్తి ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, ఒడిబియ్యం పోయడం, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్యసంగం గౌరవ అధ్యక్షులు చారగొండ సదానందం, మండల అధ్యక్షులు చిదర జగదీష్, పట్టణ అధ్యక్షులు బోనగిరి రంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాగమళ్ల సోమేశ్వర్, తమ్మికృష్ణ మూర్తి, మాధంశెట్టి భాస్కర్, చిదర సంతోష్, గజ్జి సంతోష్‌కుమార్, రాపాక ఉపేందరన, రాపాక హరీష్ మహిళలు పాల్గొన్నారు.




## రాష్ట్ర అధ్యక్షునిగా కమర్తపు మురళీ ప్రమాణ స్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో తెలంగాణ పద్మశాలి సంఘం అఖిల భారత పద్మశాలి అనుబంధ రాష్ట్ర అధ్యక్షులుగా కమర్తపు మురళీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి లయన్, పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డా.ఆడెపు రవీందర్ రాష్ట్ర అధ్యక్షునికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్. జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, మార్గం ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగంట్ల స్వామిని కలిసి పద్మశాలి సంఘం శాశ్వత సభ్యత్వం గురించి చర్చించారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*ప్రభాతవార్త-కరీమాబాద్:*

నూతన బస్సుల ప్రారంభోత్సవ సందర్భంలో ఆదివారం ముఖ్యమంత్రి ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరిస్తారని కార్మికులందరూ అలాగే యూనియన్లుగా మనమందరం ఆశించామని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ.అశ్వత్థామ రెడ్డి అన్నారు. కాని దురదృష్టవశాత్తు అధికారులు ముఖ్యమంత్రికి తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికుల ఆశలపై నీళ్లు చల్లి ప్రధాన అంశాలైన విలీన ప్రక్రియ, పిఆర్సి, ఆర్టీసీకి రావలసిన బకాయిలు, యూనియన్ల పునరుద్దరణ, ఉద్యోగ భద్రత లాంటి ముఖ్యమైన అంశాలపై ఎలాంటి పరిష్కారం చూపకుండా కేవలం కంటి తుడుపు చర్యగా బాండ్ల డబ్బులు అనౌన్స్ చేయడం జరిగింది. ఆర్టీసీ యూనియన్లుగా మనమందరం దీనిని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకై అన్ని యూనియన్ల నాయకులు(జనరల్ సెక్రటరీ అండ్ ప్రెసిడెంట్‌లు) తేదీ ఫిబ్రవరి 13, 2024 రోజున ఉదయం 11గంటలకి మా తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆఫీస్‌లో సమావేశం నిర్వహిస్తునామని అన్నారు. కావున ఈ సమావేశమునకు దయచేసి యూనియన్‌కి ఇద్దరు చొప్పున హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## బాలసంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపు

*పర్వతగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసంస్కార్‌తో విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందుతాయని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్ తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 7గంటల నుండి 12 గంటల వరకు బాల సంస్కార్ ప్రోగ్రాము ను నిర్వహిస్తు న్నారన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, మండల కేంద్రంలో రామకృష్ణసేవా సమితి ప్రాంగణంలో నిర్వహిస్తు న్నామన్నారు. ముఖ్య అతిథిగా ఇటీవల ఉద్యోగం పొందిన కంటెం సంతోష్ విద్యార్థులకు స్వామి వివేకనందని, తన యొక్క అనుభవాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పర్వతగిరి చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో రామకృష్ణ సేవా సమితి బాధ్యులు టీచర్ రమేష్, వివేక్, రణదీర్, చిదురాల సంధ్య, బిక్షపతి, తది తరులు పాల్గొన్నారు.

## దేశ్‌కి బచావో... మోడీకి హటావో

**- ఈ నెల 16న సమ్మెకు సర్వంసిద్ధం కావాలి**

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
కనీస వేతనం, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ,



సామాజిక భద్రత చట్టం అమలు కోసం ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనడం ద్వారా దేశాన్ని రక్షించుకుందామని, మోడీని గద్దె దింపుదామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని జీవీ మాల్, హోండా షోరూం, సూపర్ మార్కెట్ గోడౌన్‌లలో కార్మికులను కలుసుకొని కరపత్రాలు పంచారు. సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో డి.వీరన్న, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, లక్ష్మణ్, ప్రవీణ్, వెంకట్, శేఖర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పలు వస్త్ర దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులకు, కేంద్ర ప్రభుత్వ, కార్మిక, ప్రజా, వృత్తిరేక విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం కార్మికులకు కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి



కంచర్ల జమలయ్య, గెద్దాడి నగేష్‌లు మాట్లాడుతూ... బీజేపీ కోసం ప్రభుత్వం గద్దె నెక్కిన నాటి నుంచి కార్మిక, ప్రజా, రైతు, వనయతిరేక విధానాలను అవలంభిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ దేశంలో అనుసరిస్తున్న మతతత్వ, ఆర్థిక విధానాల వల్ల ప్రజల జీవనాదాయం తగ్గుతూ పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను దగనగర చేసుకునే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, త్రినాధ్, కోటేశ్వరరావు, సందెబోయిన శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
ఈ నెల 9, 10, 11 తేదీల్లో జరిగిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయిలో జనగాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ పోటీల్లో రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంకును టేకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విద్యార్థులు దివ్యశ్రీ, శ్రీహరిణి పవార్, గీతాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారీ, హెచ్‌శ్రీలు శ్రీనివాస్, గైడ్ టీచర్ మోహన్‌రావులు అభినందించారు.



## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గంలో నడవాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కవీ



రంగా కిరణ్ పాలొనగని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దీన దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. దీన్‌దయాళ్ బోధించిన ఏకాత్మ మానవతా వాద సిద్ధాంతాన్ని వందశాతం అమలు చేసునతన్న మోడీ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాసరావు, మడివి రవి, నాయకులు దోమల రమేష్, కంటికల



రంజిత్, భూక్యా స్వాతి, నాగేంద్రప్రసాద్, అలువల సందీప్, తోకల నర్సు దాస్, బడే రమేష్, గుమలాపురం సత్యనారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వేపలగడ్డ గ్రామంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
మండలంలోని ఉమ్మడి సీతారాంపురం పంచాయతీ వేపలగడ్డ గ్రామంలో ప్రజలు ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ



సందర్భంగా రాష్ట్ర నాయకులు తూము చౌదరి, నాగ సీతారాములు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దబాబు,



పూనెం శ్రీనివాస్, కరీం, జ్యోతి, స్వరూప, సేవ, అబ్బయ్య, అనంతరాములు, ఆదినారాయణ, రాజు, రాము, పగడయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, పార్వతి, జ్యోతి రాజేష్, హాతీరాంలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల అభివృద్ధి: కొత్వాల

*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే స్థానిక సంస్థల అభివృదినద జరుగుతుందని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ



మండలంలోని గంగదేవిగుప్ప గ్రామంలో ఇటీవల పదవీ విరమణ పొందిన దెంతలబోర సర్పంచ్ తెల్లం అలివేలుతో పాటు వారునడ సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు తమ పదవీకాలంలో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలన్నారు. ప్రజలు జీవితాంతం వరకు గుర్తుంచుకునేలా ప్రజాప్రతినిధులు ప్రజాసేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కొత్వాలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీ నాగమణి, ప్రవీణ్, రమేష్, మెంటం రాము, తెల్లం మల్లేష్, శ్రీలతారెడ్డి, సతీష్, పలిబోయిన నాగరాజు, కొర్రాజు సురేష్, ఎల్లంకి శ్రీనివాస్ కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ (ఎస్‌టీయూటీఎస్) జిల్లా కార్యవర్గ సమావేశం శేషగిరిభవన్‌లో జరిగింది. ఎస్‌టీయూటీయూ జిల్లా అధ్యక్షుడు మంగీలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్, అసోసియేట్ అధ్యక్షురాలు జ్యోతిరాణి, ఉపాధ్యక్షులు మోహన్, రమేష్ బోడా వెంకట్, రాజువలి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పీఆర్‌సీ కమిటీలో ఏజెన్సీ అలవెన్సు పెంచాలని, డిప్యుటేషన్లు రద్దు చేయాలని, ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి పేరుతో టీచర్స్‌పై ఒత్తిడి తగ్గించాలని, 10వతరగతి క్లాస్ బోధించే ఉపాధ్యాయులకు సీఎల్స్ వెసలుబాటు కల్పించాలని, సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలని కోరారు.




## డాడీస్ రోడ్ యాప్‌తో బహుళ ప్రయోజనాలు

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*
డాడీస్ రోడ్ యాప్‌తో బహుళ ప్రయోజనాలు చేకూరుతుందని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యాప్‌తో వాహనదారులకు వెహికిల్ సేఫ్‌గా ఉంటుందని అన్నారు. డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ స్టిక్కర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈయాప్,క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్ వల్ల వాహనదారులకు వాహనం నడిపే వారికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. వామనానికి ప్రమాదం జరిగినా, వాహనంలోని వారికి ప్రమాదం సంబవించినా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా తమ కుటుంబ సభ్యులకు వెంటనే సమాచారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కొత్తపల్లి సేటమయ్య, ముతనతయ్య, చర్ల నాగేశ్వరరావు, బిల్లా నాగేంద్రబాబు, సిద్దెల హుస్సేన్ పాల్గొన్నారు.



# ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త: ఆర్యవైశ్యుల కులదైవం శ్రీవాసవీమాత ఆత్మార్పాణం దినోత్సవం



సందర్భంగా నటరాజ్ సెంటర్‌లో అపోలో మెడికల్ దగ్గర నుంచి లలిత పరమేశ్వరి అమ్మవారి గుడి వరకు పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో అనేకమంది వాసవీ అమ్మవారి సేవాదళ్ సభ్యులచే ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ గుడిలో ఉన్న పంచలోహ అమ్మవారి విగ్రహానికి వేద పండితులు చైతన్యశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు.



అష్టోత్తరాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మీ, దారా నరసింహారావు, మహంకాళి సాయి, ఉమా శంకర్, శ్రీలక్ష్మీ, దేవీప్రసాద్, పెండ్యాల సతీష్, రామలింగేశ్వరరావు, మాలె రాజేష్, బచ్చు శ్రీనివాస్, బచ్చు రాంకుమార్, తాటికొండ సురేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ధర్మోజిగూడెంలో నిర్వహించిన వెస్ట్ చౌటుప్పల్ ప్రిమియం లీగ్-1 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేశారు. మొదటి బహుమతి కింద రూ.లక్ష నగదు, రెండో బహుమతి కింద రూ.రూ.50 వేల నగదుతో పాటు షీల్డులను అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, క్రీడల నిర్వాహణ దాత పబ్బు రాజుగౌడ్, జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి తదితరులున్నారు.

## మున్నూరు కాపు భవనం కోసం తనవంతు సహకారం : ఎమ్మెల్యే



బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు భవనం కోసం ఆ సంఘం అధ్యక్షులు మీసాల నర్సింహా ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకూరి రవి, పోడిశెట్టి శ్రీనివాస్, పద్మ చరణ్, రాజ్, సంకూరి రాజు, తోట మహేష్, సంకూరి సాయిరామ్, తోట హరిక్రిష్ణ, మీసాల శంకర్, శేఖర్, పద్మ, సాయి, చందర్, సంకూరి అనిల్, రాజేష్, శివ తదితరులున్నారు.

## పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టుల వితరణ

బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలోని యువత నిర్వహించే జైనపల్లి క్రికెట్ లీగ్‌ను ఈ ఏడాది బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఎస్‌వి ఎన్.రమేష్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు సమకూర్చిన టీ షర్టులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడంతో పాటు వారిలో ఐక్యమత్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మొరిగాడి బాలమల్లేశం, రమేష్, మహేష్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, యూత్ అధ్యక్షులు ఎలుగల నరేందర్, తుమ్మల నర్సింహారెడ్డి, బాల పోషయ్య, అమరేందర్, చంద్రమౌళి, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, బాస్కర్, దూదల మధు, రాజు, శ్రీకాంత్, బాలక్రిష్ణ తదితరులున్నారు.



## ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయ కమిటి ఎన్నిక

నాంపల్లి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:

నాంపల్లి మండల కేంద్రంలోని ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేవాలయ చైర్మన్‌గా పెద్దిరెడ్డి అనంతరెడ్డి, కన్వీనర్‌గా పానుగంటి వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా వీరమళ్ల నాగరాజు, పూల చక్రదర్,బిరుదోజు సుదర్శన్ చారి,ప్రధాన కార్య దర్శిగా కామిశెట్టి యాదయ్య,వంగ కొండయ్య,పూల శివ, సహాయ కార్య దర్శిగా తిరుమణి శేఖర్,కోశాధికారిగా పూల యాదగిరి ,సంస్కృతి కార్య దర్శిగా నాంపల్లి చంద్రమౌళి,ప్రచార కార్యదర్శిగా గాదెపాక రమేష్‌తోపాటు ఆరుగురు గౌరవాధ్యక్షులు ,ఆరుగురు గౌరవ సలహాదారులుగా ,15మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూల వెంకటయ్య,కోట రఘునందన్, చిరుమామిళ్ల గిరిబాబు, పెద్దిరెడ్డి రాజు, పన్నాల మల్లయ్య,ఈద శేఖర్, ఎదుళ్ల రాములు, సుదర్శన్‌చారి, కామనబోయిన గిరి,నాగరాజు, కేశవులు, ఈశ్వరయనయ, పూల వేలాద్రి,శంకర్, రాశిక వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.




## సిసి రోడ్ల, శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభం

మునగాల ప్రభాతవార్త:



వెంకట్రామపురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టు వెంకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

మునగాల ప్రభాతవార్త:



ఆదివారం ముస్కుల విరశేఖర్ మృతిచెందిన కారణంగా వారి కుటుంబానికి ఆసరాగా ఎన్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా క్వింటా బియ్యం అందించారు. వారి కుటుంబానికి తోడుగా బాసటగా కెఎన్‌ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఈ సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌కేఆర్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించిన వీటీజీ సెట్ -24 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 480 మంది విద్యార్థులకు గాను 460 మంది



విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు 20 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు ప్రిన్సిపల్, ఛీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్ ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోని అనుమతించారు. పకడ్బందీగా పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రంలో మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ అప్పారావు, పరిశీలకురాలు అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# వార్త క్రికెట్ టోర్నమెంట్ సక్సెస్

**- మూడు రోజుల పాటు హోరాహోరీగా తలపడిన జట్లు**

**- ఫైనల్ విజేతగా పోలీసుల జట్టు.. రన్నర్‌గా ఎలక్ట్రికల్ టీమ్**

**- 'వార్తా' చరిత్రలో 'క్రికెట్ టోర్నమెంట్' కలికితురాయి: డీఎస్పీ రెహమాన్**

**- వార్తా క్రికెట్ టోర్నమెంట్‌కు అనూహ్య స్పందన: ఆర్ఎం జేవీ రత్నం**





కొత్తగూడెం, ఫిబ్రవరి 11 – ప్రభాతవార్త:

తెలుగు ప్రజల గుండెచప్పుడు... మారుమూల ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తూ అనునిత్యం ప్రజల కోసం, న్యాయం కోసం పోరాటం చేస్తూ... తన అక్షరాలతో లబ్దిదారులకు న్యాయం చేస్తున్న 'వార్తా' దినపత్రిక 28వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ నెల 8వ తేదీన శుక్రవారం నాడు ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ మూడు రోజుల పాటు హోరా హోరీగా జరిగింది. చివరి రోజు ఉదయం మొదటి సెమీఫైనల్ మ్యాచ్ పోలీస్ వర్సెస్ ఎడ్యుకేషన్ జట్ల మధ్య జరిగింది. రెండవ సెమీఫైనల్ మ్యాచ్ డాక్టర్స్ వర్సెస్ ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన పోలీస్ జట్టు, ఎలక్ట్రికల్ జట్లు ఫైనల్‌కు చేరుకుంది. మద్యాహ్నం ప్రారం భమైన ఫైనల్ మ్యాచ్‌ను డీఎస్పీ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. తొలి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను అభినందించారు. క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంలో నిర్వహిస్తున్న వార్తా పత్రిక యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

మూడవ రోజు ఫస్ట్ సెమీ ఫైనల్ ఫస్ట్ సెషన్ పోలీస్ టీం వర్సెస్ ఎడ్యుకేషన్ టీంలు తలపడ్డాయి. టాస్ గెలిచిన ఎడ్యుకేషన్ జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు గాను 162 పరుగులు సాధించి ఏడు వికెట్లు నష్టపోయింది. పోలీస్ టీమ్‌లో 39 బాల్స్‌కు 67 పరుగులు తీశాడు బాలకృష్ణ. అనంతరం ఎడ్యుకేషన్ జట్టుకు 163 విజయ లక్ష్యాన్ని పోలీస్ వారు ఉంచగా బ్యాటింగ్ దిగిన ఎడ్యుకేషన్ జట్టు 15 ఓవర్ ముగించుకొని 118 పరుగుల సాధించి ఓటమిని చవిచూసింది. పోలీస్ జట్టు, ఎడ్యుకేషన్ జట్టుపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశించింది. మద్యాహ్నం రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ ఎలక్ట్రికల్ వర్సెస్ డాక్టర్స్ టీమ్ మధ్య జరిగింది. మొదటగా బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రికల్ టీం మూడు వికెట్ల నష్టానికి 153 పరులు తీశారు. కృష్ణారావు 30 బంతులకు 45 పరుగులు తీశారు. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన డాక్టర్స్ జట్టు 15 ఓవర్లకు 136 పరుగులు తీసి ఓటమిపాలయ్యారు. డాక్టర్స్ టీమ్‌లో సంతోష్ 67 పరులు తీశాయి. 17 పరులు తేడాతో విద్యుత్‌శాఖ జట్టు విజయం సాధించింది. తర్వాత జరిగిన ఫైనల్ పోలీస్ వర్సెస్ ఎలక్ట్రికల్ టీంలు తలపడగా ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రికల్ జట్టు నిర్ణీత 15 ఓవర్లు ముగిసే సమయానికి 92 పరుగులు సాధించి 9 వికెట్లు నష్టపోయారు. కృష్ణ 37 పరుగులు సాధించాడు. అనంతరం సెకండ్ బ్యాటింగ్ బరిలో దిగిన పోలీస్ జట్టు 9.1 ఓవర్లలో 93 పరుగులు లక్ష్యాన్ని చేదించలేక నిర్ణీత విజయం సాధించారు. పోలీస్ జట్టులో టాప్ స్కోరర్‌గా బాలకృష్ణ 21 బాళ్లకు 66 పరుగులు తీసి సత్తా చాటారు. ఈ 27వ వార్షికోత్సవ మెగా క్రికెట్ ఛాంపియన్‌షిప్‌ను పోలీస్ జట్టు కైవసం చేసుకుంది. రన్నర్ అప్ షీల్డ్‌ను విద్యుత్‌శాఖ జట్టు కైవసం చేసుకుంది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్, బెస్ట్ ఆల్‌రౌండర్‌గా డాక్టర్స్ టీం నుంచి సంతోష్, బెస్ట్ బౌలర్‌గా పోలీస్ టీం నుంచి సుధాకర్, బెస్టు కీపర్‌గా ఎలక్ట్రికల్ నుంచి కృష్ణారావు, బెస్ట్ బ్యాట్‌మెన్‌గా పోలీస్ టీం నుంచి బాలకృష్ణ, బెస్ట్ పెర్ఫార్మర్ అండ్ క్యాచ్‌గా జుడీషియల్ టీం నుంచి జడ్జి రామారావు, బెస్టు సపోర్టర్ టీమ్‌గా సింగరేణి జట్టు ప్రశంసలు అందుకున్నారు. బెస్టు యాక్టివ్ పర్సన్‌గా పోలీస్ టీమ్ నుంచి వినోద్ (జాన్‌డీ), ఫైనల్ మ్యానాఫ్‌దిమ్యాచ్‌గా పోలీస్ టీం నుంచి బాలకృష్ణ, ఫైనల్ మ్యాచ్‌లో బెస్టు కీపర్‌గా పోలీస్ టీం నుంచి సింగం అందుకున్నారు.

ఈ సందర్భంగా జరిగిన ముగింపు బహుమతి ప్రధానోత్సవంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... ఒక దినపత్రిక ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, వార్తా పత్రిక చరిత్రలో ఇది ఒక కలికితురాయిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రస్తుతం చాలా మంది క్రీడలంటే ఇష్ట పడటం లేదని, అందువల్లనే అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. వ్యాయామంతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని అన్నారు. పోలీస్ జట్టు మంచి ప్రతిభ కనపర్చిందని, అదే విధంగా ఎలక్ట్రికల్ టీమ్ కూడా గట్టి పోటీ ఇచ్చిందని అన్నారు. గెలుపు ఓటములు సహజం కాదని, స్నేహాభావం, సత్సంబంధాలు మరింత మెరుగుపడాలంటే ఇలాంటి పోటీలు మరింతగా నిర్వహించాలని చెప్పారు. పోలీస్ టీమ్ కాప్టెన్ సీఐ నాగరాజు మాట్లాడుతూ... ఇప్పటికి రెండు సార్లు జరిగిన క్రికెట్ పోటీల్లో రెండుసార్లు ఫైనల్ కప్‌లను కైవసం చేసుకున్నామని, మూడోసారి నిర్వహించే పోటీల్లో కూడా మేమే విన్నర్ కప్ తీసుకుంటామని ఆయన అన్నారు. అనంతరం వార్తా పత్రిక ఆర్ఎం జేవీ రత్నం మాట్లాడుతూ... వార్తా పత్రిక 28వ వార్షికోత్సవం సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిందని, ఇందుకు అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ క్రికెట్ పోటీల వల్ల అన్ని శాఖల మధ్య స్నేహభావం మరింత పెరిగిందని అన్నారు. గత ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రపోజల్ చేసి దాన్ని అమలు పర్చి మంచి కార్యాచరణతో విజయవంతంగా పూర్తి చేయించిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో కృషి, పట్టుదల ఉంటేనే మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఇంత సజావుగా, విజయవంతంగా జరుగుతుందని చెప్పారు. వార్తా పత్రిక అంటే కేవలం వార్తలకే పరిమితం కాదని, ఇలాంటి పోటీలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ఆయన పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మూడు రోజుల జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతానికి తమకు తోడ్పాటును అందించిన సీనియర్ పాత్రికేయులు, యూనియన్ నాయకులు, మీడియా మిత్రులు, పాల్గొన్న వివిధ శాఖల టీమ్‌లు, అధికారులకు వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చివరి రోజు జరిగిన సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను సిటీకేబుల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఫ్లెక్సీలను సీఎంఆర్ షాపింగ్‌మాల్ స్పాన్సర్ చేశారు. స్పాన్సర్‌గా డాక్టర్ బీఎస్‌రావు విన్నర్, రన్నర్‌కప్‌లు, షీల్డ్‌ను అందించారు. క్రీడాకారులకు టీషర్ట్స్‌ను వార్తా ఆరెం జాగు వెంకటరత్నం, మాడిశెట్టి రవి, జీవీమాల్ కొత్తగూడెం, శ్రీనివాసరెడ్డి స్పాన్సర్ చేశారు. సిటీకేబుల్ లైవ్ ప్రసారానికి స్పాన్సర్‌లుగా డాక్టర్ రవిబాబు, ఎస్‌కేటీ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ క్రాంతికుమార్, తెలుగు వెలుగు ఛానల్ ఓనర్ పూర్ణలు వ్యవహరించారు. మొదటి రోజు భోజనాలకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు తూము చౌదరి, చివరిరోజు భోజనానికి బీఎన్ఆర్ ట్రస్టు సహకరించారు. షామియానాలు, కుర్చీలను లగడపాటిరమేష్‌చంద్ స్పాన్సర్ చేశారు. క్రికెట్ బాల్స్‌ను లక్ష్మీస్పోర్ట్స్ శ్యాం స్పాన్సర్ చేశారు. ట్రాఫిక్ ఎస్సై నరేష్ క్రీడాకారులకు మూడు రోజులకు నీటి వసతిని కల్పించారు. అడిగిన వెంటనే ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌ను కేటాయించినందుకు సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు అమరనేని రామారావు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, వార్తా ప్రతినిధి మోహినుద్దీన్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు రమేష్, వార్త డెస్క్ బాధ్యులు జాగు కుమార శేషగిరి(బాబీ), సీనియర్ పాత్రికేయులు, రామారావు, జిల్లా కోచ్ సన్నీసోబర్, విలేఖరులు మోటమర్రి రామారావు, సర్వేష్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్, ప్రవీణ్, జాన్సన్ డేవిడ్, రాజేందర్, డీవీ, సీమ కుర్తి రామకృష్ణ, హరి, ప్రవీణ్, రేశ్వంత్ బబ్లూ, భాస్కర్, శ్యాంసన్, కాకటి బాబు, రఘు, శేఖర్, శివకుమార్ బానోత్, సయ్యద్ వలీ, దేవంత్ నారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 11 – ప్రభాతవార్త:



మండలంలోని పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈవో రజీనికుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని కొత్తగూడెం జిల్లా జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిశ్రీ, పాల్వంచ తహసీల్దార్ నాగరాజులు దర్శించుకొని పూజలు చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి: డీఎస్పీ

కొత్తగూడెం, ఫిబ్రవరి 11 – ప్రభాతవార్త:



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఆదివారం రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రామవరంలోని సాధన క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రవీణ్ మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. బ్యాటింగ్ చేశారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రకమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఏ పోటీలో అయినా గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఇంకా శ్రమిసూనత ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రరమంలో సీఐలు కరుణాకర్, రమేష్‌కుమార్, డీఎస్పీ నాయకుడు యెర్రా కామేష్, సాధన గ్రౌం డ్ నిర్వాహకులు మోరె భాస్కర్, రమేష్, పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న భద్రాచలం ఏఎస్పి పరితోష్

భద్రాచలం, ప్రభాతవార్త:



భద్రాచలంలో ఉన్నటువంటి రాహుల్ సౌరబ్ సత్రం నిర్వాహకులు పాలూరి సిద్ధార్థ ఆదివారం భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మర్యాద పూర్వకంగా బంగ్లాలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సత్రం నిర్వాహణ విషయాలను చర్చించగా.. నిత్య అన్నదాన సత్రానికి 36 చీరలు, 100 కేజీలు బియ్యాన్ని తన వంతు విరాళంగా ఏఎస్పీ పరితోష్ పంకజ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన భద్రాచలం ఎస్సై మధుప్రసాద్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పాలూరి సిద్ధార్థ పేర్కొన్నారు.

# ప్రజాపంపిణీ వ్యవస్థపై పకడ్బందీ మార్గదర్శకాలు

- వందశాతం ఈకెవైసి పూర్తికి అవగాహన
- ప్రతి లబ్ధిదారుడు కార్డు రద్దుకాకుండా జాగ్రత్తలు
- చౌకదుకాణాల్లో రేషన్ డీలర్లదే బాధ్యత
- వృద్దులు, వికలాంగుల ఇండ్లకు వెళ్లి గుర్తించాలి

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ పకడ్బందీపై మార్గదర్శకాలు రూపొందిస్తు అధికార యంత్రాగం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ప్రతినెల చౌకదుకాణాల ద్వారా జరుగుతున్న ప్రజాపంపిణీ సక్రమంగా వినియోగదారులకు సరఫరా జరిగేవిధంగి పక్కా ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. రేషన్ పక్కదారి పట్టకుండా ఆదిశగా లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రేషన్ డీలర్లతో తాహాశీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించడం జరిగింది. కేవలం 75శాతం మేరకు ఈకెవైసి ప్రక్రియ పూర్తయి మిగిలిన 25 శాతం మిగిలిపోవడంతో దానిని పూర్తిచేయడానికి అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి చౌకదుకాణాల్లో రేషన్‌డీలర్లు బాధ్యత తీసుకొని ప్రతిలబ్ధిదారుడి కార్డు రద్దు కాకుండా వారికి అవగాహన కల్పించాల్సి వుంది. ఈకెవైసి నిమిత్తం ప్రజాపంపిణీ దుకాణాలకు రాలేని వృద్దులు, వికలాంగులను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి పూర్తిచేయాల్సిన బాధ్యతలను డీలర్లకు అప్పగించారు. దీనిలో భాగంగా ప్రజలు నేరుగా దుకాణాల్లోకి వెళ్లి ఈకెవైసి ముద్ర వేయడానికి రోజువారిగా దుకాణాలు తెరిచివుంచాలని కంటితుడుపు చర్యగా ఉదయం సాయంత్రపు వేళల్లో మాత్రమే పనిచేయడం సరైనదికాదని గుర్తించి అధికారులు రోజంతా గడువు విధించారు. ఒకవేళ గ్రామాల్లో వ్యవసాయ పనులు నిమగ్నమై ఉపాధిపనులకు వెళ్లే కూలీలను సైతం దృష్టిలో పెట్టుకొని ఈకెవైసి ప్రక్రియ గడువు ముగిసిందనే సాకులు చూపకుండా చాటింపుల ద్వారా వినియో గదారులను చైతన్య పరచాల్సిన అవసరం వుంది. ఇదిలావుండగా జిల్లాలో ఎక్కడైన డీలర్లు ఇన్‌చార్జ్ దుకాణాలు నడుపుతున్న వారి వివరాలను సైతం తెలుసుకొనే ప్రక్రియలో అధికార యంత్రాగం తాహాశీల్దార్‌లను అప్రమత్తం చేసింది. ఏళ్ల తరబడి రేషన్ డీలర్లగా ఉంటూ షాపులు నడపకుండా ఉన్నటువంటి వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రెండు షాపులు నడుపుతూ ప్రజాపంపిణీలో ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ చర్యలకు సైతం సన్నద్ధమవుతున్నారు. అలాంటి షాపులు, డీలర్లు నడపకుండా ఉంటున్నటువంటి వారికి నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది.




## నేడు మధిరలో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**
నేడు మధిరలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ప్రతి సోమవారం నూతన కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి సోమవారం నుండి మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజలు దీనిని గమనించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు మండల పరిషత్ సమావేశం

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి రాఘవరపు రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి జడ్‌పిటిసి, మండల ప్రాదేశిక సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు వారివారి నివేదికలతో హాజరై ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నావళికి సరైన సమాధానాలు వివరించాల్సి ఉంటుంది.

## సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటనపై హర్షం

**- రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశ్రీ సంతు సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం రఘునాథపాలెం మండల రైతువేదిక వద్ద పెద్ద ఎత్తున గిరిజన లంబాడీ ప్రజలు తరలివచ్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. బంజారా గిరిజన ప్రజలు అక్కడికి చేరుకొని సియం రేవంత్‌రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ముందుగా సంతు సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ సియం రేవంత్‌రెడ్డి సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. సేవాలాల్ జిల్లా అధ్యక్షురాలు బానోతు తారాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ధారావతు రామ్మూర్తి, మండలంలోని బంజారా లంబాడి గిరిజన నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.




## నేడు ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
సోమవారం పాత ఎల్‌ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం నందు శరత్ మ్యాక్సీ విజన్ ఐ ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన క్యాటరాక్టు కలిగిన వారిని అదేరోజు మధ్యాహ్నాం రెండు గంటలకు ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఉచిత ఆపరేషన్లు నిర్వహించి, ఉచితంగా మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తారని, తిరిగి వారే భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్ద దింపుతారని, ఈ శిబిరానికి వచ్చేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఉచిత ఈహెచ్‌ఎస్ సౌకర్యాం కలిగిన వారు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకురాగలరని, తెల్ల కార్డు కలిగిన వారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.మంగయ్య, నాళం సత్యనారాయణ, సుబ్బయ చౌదరి, ఎస్.రాజబాబు, టి.శివప్రసాద్, విష్ణు ములకల బద్రీనాథ్, మాదిరెడ్డి రామ్మోహనరావు, యాటకాని సత్యనారాయణ, విష్ణు, ములకల సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



**ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**
స్థానిక వీడీయోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రముఖ వైద్యులు డా॥ పరిచూరి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ ఆర్వీ నాగేంద్రకుమార్, డైరెక్టర్ కె నీలిమ, ముఖ్య అతిథి డా॥ పరిచూరి వెంకటేకశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా డా॥ పరిచూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... పిల్లలు విద్యతో పాటు నైతిక విలువలను నేర్చుకునేది పాఠశాలలో నేనని తెలిపారు. తన బాల్యంలో సర్వజ్ఞ స్కూల్ లాంటి స్కూల్ లేదని, సర్వజ్ఞ విద్యార్థుల తల్లిదండ్రుల తమ పిల్లను సర్వజ్ఞలో చేర్పించి మంచి భవిష్యత్



నిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్బంగా సర్వజ్ఞ చైర్మన్ రాజవాసిరెడ్డి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.... తమ పాఠశాల లో పరిమితి విద్యార్థులతో ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మాంటిస్సోరి విధానాలలో ప్లేవే మెథడ్సో పరిశుభ్రమైన వాతావరణంలో అత్యున్నత స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నీలిమ, పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో ఆలయ నిర్మాణ శంకుస్థాపన

**-ప్రత్యేక హోమాలు**

**-భారీగా హాజరైన భక్తులు**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**
శ్రీ రాంనగర్ రోడు నెం9లో శివాలయ నిర్మాణం ఏర్పాటుకు ఆలయ కమిటీ సిద్ధమైంది. శంకుస్థాపన



కార్యక్రమం స్వస్థశ్రీ చరిద్రమానైన శ్రీ శోభకృత్ నామ సంవత్సర మాఘమాసం శుద్ధ విదియ ఆదివారం ఉదయం 8:43 గంటలకు మీన లగ్న పుష్కరాంశమున జరుపుటకు పండితులు ముహుర్తం నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, పండితులు చేస్తున్న హోమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, గిరి ప్రదక్షనలు చేపట్టారు. భక్త మహావయులు ఆలయ నిర్మాణానికి తమవంతు సహయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులను కోరారు. శివాలయ నిర్మాణానికి భారీ గోతిని తీసి పూజలు నిర్వహించారు.




# లహరి బస్సుల్లో అదిరిపోయ్యే సౌకర్యాలు

**-మణుగూరు ఆర్టీసీ డిపోలో**

**లహరి బస్సు సర్వీసు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*
ప్రయాణికులకు టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సౌకర్యాలు కలిగిన బస్సులు ఏర్పాటు చేస్తుందని లహరి బస్సుల్లో అదిరిపోయ్యే సౌకర్యాలు ఉన్నాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఆర్టీసీ డిపో సురక్షా బస్టాండ్ వద్ద లహరి బస్సు సర్వీసు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సౌకర్యాలతో కూడిన బస్సులు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం హైటెక్ హంగులతో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ ఆర్టీసీ అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రైవేట్ బస్సులకు ధీటుగా రూపొందించిన మంచి సౌకర్యాలు లహరి బస్సుల్లో ఉన్నాయన్నారు. ప్రయాణికులు కొత్త లహరి బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి నూతన బస్సులు కావాలని అడగ్గానే వెంటనే నాలుగు కొత్త బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి.స్వామి, సీఐ కనకదుర్గ, ఎంఎవ్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్‌లు బహుకరించిన వార్డెన్

*అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.*



అశ్వాపురం బీసీ హాస్టల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం హాస్టల్ వార్డెన్ నర్సింహారావు తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ గైడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పదవతరగతి కీలకమైనదని వారికి ఎలాంటి ఒత్తిడి లేకుండా వుండేందుకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు చదువులో వెనుకబడిన వారిని ప్రోత్సహించేందుకు వారికి అన్ని సబ్జెక్టులు ఒకే పుస్తకంలో వుండే గైడ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వార్డెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చరిత్‌రెడ్డిని ఆశీర్వదించిన వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి

*అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు ప్రథమ ఉపాధ్యాయుడు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మొండికుంటకు చెందిన జాలె రామకృష్ణారెడ్డి మనుమడు తిప్పారెడ్డి చరిత్‌రెడ్డి వివాహం సందర్భంగా నూతన వరుడ్ని వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. చరిత్‌రెడ్డి వివాహం ఆదివారం రాత్రి పాల్వంచలోని సుగుణ గార్డెన్స్‌లో జరుగనుంది. ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుక్కూరి బ్రహ్మయ్య మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ జాలె రామకృష్ణారెడ్డి తిప్పారెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి తునికేసే సురేందర్‌రెడ్డి సమీప బంధువులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాసంకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న దాసరి రజని తన తల్లి జ్ఞాపకార్థం 50 కేజీల బియ్యం ఆదివారం సంతోష్‌నగర్‌లోని శ్రీవిద్యాభ్యాసం పాఠశాలకు వితరణగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్ పాషా, మచ్చా శ్రీనివాస్, శ్రీలేఖ, జ్యోతి, దివ్య, మంగీలాల్, సుహాసినిదేవి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న పారిశుధ్యపనులు

*అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.*



ప్రత్యేక అధికారుల సారథ్యంలో మండలంలోని 24గ్రామ పంచాయతీలలో పారిశుధ్యపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పంచాయతీ కార్యాలయాల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ప్రధాన దారుల వెంబడివున్న పిచ్చిచెట్లను చెత్తా చెదారాన్ని తొలగించారు. జగ్గారం పంచాయతీలో కార్యదర్శి హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుధ్యపనుల్లో ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొబ్బల నాగేశ్వరరావు పొడియం అనిల్ పాల్గొన్నారు.

## రాములోరి పెళ్ళికి గోటి తలంబ్రాలు

*అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.*

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగే రాములోరి కళ్యాణానికి సమర్పించేందుకు మండలకేంద్రంలోని కాల్వబజార్‌లో వున్న షిర్డి సాయిబాబా ఆలయంలో గోటితో వలిచే తలంబ్రాలను శనివారం రాత్రి ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నలగట్ల సత్యప్రకాష్ మాట్లాడుతూ ప్రతిరోజు సాయిబాబా మందిరంలో ప్రతిరోజు సాయంత్రం 6గంటలనుండి 7గంటలవరకు నెలరోజుల పాటు మహిళలు గోటితో తలంబ్రాలను వలుస్తారని హోళీ పండుగరోజున మహిళలు పాదయాత్రతో బయలుదేరి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళాభక్తులు జ్యోతి నాగరత్నం ప్రమీల సుమ ప్రేమలత వెంకమ్మ మీనా రాములమ్మ నానమ్మ పాల్గొన్నారు.



## శ్రీవేంకటేశుని బ్రహ్మోత్సవాలు

**-వచ్చే నెల 11 నుంచి 14 వరకు ఆలయ కమిటీ నిర్వాహకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో కలియుగదైవం శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 11 తేదీ నుండి 14 తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఆలయంలో ఏరియా కార్మిక సంఘాలు, ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ యేడాది బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సింగరేణి ఉద్యోగులు, భక్తుల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పీకే ఓసీ పీవో లక్ష్మీపతి గౌడ్, ఏరియా కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్, బి.రాజలింగు, డి. వీరభద్రయ్య, వి.వెంకటరత్నం, ఎస్టీ నాసర్‌పాషా, డాక్టర్ శేషగిరిరావు, సీతారాంరెడ్డి, దామోదర్‌చారి, రవి పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీకి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



మణుగూరు వాసవి క్లబ్, వాసవి వనిత వైభవం ఆధ్వర్యంలో ఆదివారం గుట్టమల్లారంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి వెంకటేశ్వరరావు, బండారి నర్సింహారావు, కేసా రాజేంద్రప్రసాద్, శ్యాం, సిహెచ్ నాగరాజు, బి.అంజలి, టి.వసుధ, పి.వసుందధర, శేషుబాబు, రమేష్‌బాబు, కత్తి రాము, ఉమా, నాగరత్నమణి, వి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: ఎమ్మెల్యే

**-ఇల్లెందు పురపాలకంలో**

**రూ.6.75కోట్ల పనులకు**

**శంకుస్థాపన**



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇల్లెందు పట్టణ సర్వతోముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో రూ.6.75 కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో వలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణంలోని గోవింద్ సెంటర్-ఇల్లెందులపాడు చెరువకట్ట, గోవింద్ సెంటర్ నుంచి సత్యనారాయణపురం, జగదాంబ సెంటర్-లలిత్ కళామందిర్, జేకే బస్టాఫ్-నిర్వాసిత కాలనీ వరకు డివైడర్ల నిర్మాణం,సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించారు. అదే విధంగా ప్రభుత్వ వైద్యశాలలో అంతర్గత రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు పురపాలక ప్రజలు ఎంతో విశ్వసనీయతతో తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా ఓటు వేసి గెలిపించారని వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. పట్టణంలో మౌళిక వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇల్లెందు పురపాలకం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో రోల్‌మోడల్‌గా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో మాట్లాడి నిధులను సమీకరిస్తామన్నారు. జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు సహకారంతో ఇల్లెందు ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాభోయే ఐదేళ్లలో ఇల్లెందు పట్టణంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలతో మమేకమై ముందుకు సాగుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడే ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుశ్‌షావలి, కౌన్సిలర్లు వార రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్, జేకే. శ్రీను, సిలివేరు అనిత, కడకంచి పద్మ, గిన్నారపు రజిత, పత్తి స్వప్న, మొగిలి లక్ష్మి, అంకెపాక నవీన్, కుమ్మరి రవిందర్, తార, మునిస్పల్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఆర్యవైశ్యుల ఇలవేల్పు

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఆర్యవైశ్యుల ఇలవేల్పు అని వాసవి క్లబ్ అధ్యక్షులు సతీశ్ అన్నారు. ఆదివారం వాసవి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హరిహరక్షేత్రంలో కొలువుదీరిన వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పూజించుకోవడం ఎన్నోజన్మల సకృతమన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లెందు ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎలుగూరి మధుబాబు, కోశాధికారి సైఫా రాజశేఖర్, వ్యామసాని జనార్ధన్, ఆర్వపల్లి రాధాకృష్ణ, కందె రమేశ్, జయశంకర్, చందా నాని, అను, మణికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో వాహనాల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*



సింగరేణి ఇల్లెందు ఏరియా కోయగూడెం ఉపరితలగని నందు నిర్వహణకు నాన్ ఏసీ అంబులెన్స్, 2 నాన్ ఏసీ జీపు వాహనాల కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13 నుంచి మార్చి 4వ తేదీ సాయంత్ర 4.30గంటల వరకు టెండర్ల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. ఈ టెండర్ల దరఖాస్తులకు ఓసీ ప్రభావిత నివాసులు, భూనిర్వాసితులు, మాజీ కార్మికుల పిల్లలు, ఓసీ ప్రభావిత ప్రాంత నిరుద్యోగులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం జీఎం కార్యాలయంలోని పర్చేస్ విభాగంలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లు అందజేత : సిఐ రవిందర్

*గుండాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*



ఇటీవల పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సిఈఐఆర్ పోర్టల్ టెక్నాలజిని ఉపయోగించి వెతికి పట్టుకొని బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందని సిఐ రవిందర్ అన్నారు. అనుకోకుండా సెల్‌ఫోన్‌లు పోగొట్టుకొని బాధతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ కిన్నెర రాజశేఖర్ సిఈఐఆర్ పోర్టల్ టెక్నాలజిని ఉపయోగించి తక్కువ కాల వ్యవధిలో బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న సుమారు 10 మంది బాధితులకు అందజేసామని ఇకపై ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లైతే వివరాలతో సహ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయాలని ఇకపై ఎలాంటి బాధపడాల్సిన అవసరం లేదన్నారు.

## కల్పవృక్ష నారసింహుని సేవలో మాజీ మంత్రి కుటుంబం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీకల్పవృక్ష నారసింహ స్వామి వారిని మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఇక్కడ స్వామి వారిని పిలిస్తే పలుకుతాడనే విశ్వాసంతో ముడుపులు కట్టి వెళ్తున్నామని, గోమాతల సన్నిధిలో పూజలు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మునుముందు మళ్ళీ మళ్ళీ స్వామి వారి దర్శనం కొరకు వస్తామని, స్వామి వారి లీలలు ఎన్నో చూశామని అన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు డా.కృష్ణచైతన్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి వేదాశీర్వచనం అందజేశారు.




## బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలుపుదల చేయాలి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



బొగ్గ బ్లాకుల వేలాన్ని వెంటనే నిలుపదల చేసి సింగరేణికి కేటాయించాలని ఏఐటీయూసీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి యండి.నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఆదివారం జేకే ఉపరితలగనిలో ఏర్పాటు చేసిన ఫిట్ సమావేశంలో వారు మాట్లాడారు. బొగ్గు బ్లాకుల వేలం పాటలో సింగరేణి యాజమాన్యం పాల్గొనే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. అందులో బాగంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కోల్ ఇండియాలో నడుస్తున్న 160 బొగ్గు గనులను క్యాపిటల్ మానిటైజేషన్ పేరుతో అమ్మి వేస్తుందని కొత్త గనుల ఏర్పాటుకు ఏమాత్రం కృషి చేయం లేదని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికులకు కనీస వేతనం , లాభాల్లో వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు బ్రాంచి ఉపాధ్యక్షులు రాజారాం, ఫిట్ కార్యదర్శి సంజీవచారి, బొల్లెద్దుల శ్రీనివాస్, యండి.గాలిబ్ సాహెబ్, వివేక్, పైడి రాజు, ప్రసాద్‌రెడ్డి, ఆర్ లక్ష్మణ్, గోపిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 30వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని పదేళ్ల అధికారంలో ఉన్న భారస ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనైనా కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. కోల్ ఇండియా వేతనాలను సింగరేణిలో సైతం అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘణంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

*గుండాల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*

వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పునస్కరించుకొని వాసవి క్లబ్ గ్రీన్‌ఫీల్డ్ గుండాలవారి ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలో ఆదివారం అభిషేక పూజలు, గోత్రనామ పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వాసవిక్లబ్ గ్రీన్‌ఫీల్డ్ మండల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు దంపతులు, గౌరిశెట్టి చిన్న సత్యనారాయణ, గౌరిశెట్టి ప్రభాకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవిమాత త్యాగాన్ని పునికి పుచ్చుకొని వాసవిక్లబ్ ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పురోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో తౌడిశెట్టి నాగరాజు, శ్రీశైలం, నాగమల్లయ్య, శ్రీనివాస్, మానాల ప్రణీత్, ఆర్యవైశ్య మహిళామణులు , పురోహితులు శ్రీరంగం వెంకటేశ్వర్లు, సనత్, తదితరులు పాల్గొన్నారు.

## పివి కి భారత రత్న ఇవ్వడం హర్షనీయం

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):*
భారతదేశ మాజీ ప్రధాని, బహుభాష కోవిదుడు, తెలంగాణ బిడ్డ పివి. నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించడం పట్ల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావులు



హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డపైపుట్టి భారత ప్రధానిగా మంచి స్థాయికి ఎదిగ ఆర్థిక వేత్తగా, సంస్కరణల రూప కర్తగా కృషి చేసినందుకు కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పీవి. నర్సింహారావు కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చిన్నబాబు, గట్ల వెంకటేశ్వరరావు, పసుమర్తి రామభద్రం, చినశెట్టి యుగంధర్, తాళ్ల శంకర్ తదితరలున్నారు.

## వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):*



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు, అలంకరణలు జరిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):*
ఆంధ్రా ప్రాంతం జీలుగుమిల్లి మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అశ్వారావుపేటకు చెందిన మహిళ మృతిచెంది. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన పచ్చినీల జ్యోతి(36) జీలుగుమిల్లి మండలంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న జ్యోతి కిందపడింది. గాయపడిన జ్యోతిని పేటకు తీసుకువచ్చి పరీక్షించగా ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి భర్త పేరు రాజా కాగా వీరికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో మరణించడంతో ఆ ప్రాంతంలో కుటుంభికుల రోదనలు మిన్నంటాయి.

## ఐక్యతా మహాసభలను జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):*
మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరిగే సిపిఐఎంఎల్



మాస్‌లైన్(ప్రజాపంథా) జాతీయ ఐక్యతా మహాసభలను జయప్రదం చేయాలని ప్రజాపంథా మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కావిడుగండ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌నుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని దోపిడి చేస్తున్న శక్తుల అణచివేతే లక్ష్యంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ కలిసి ఐక్యతా జాతీయ మహాసభలు ఖమ్మంలో జరుగుతున్నాయని అన్నారు. మహాసభలకు ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్డి బుచ్చయ్య, కొమరం భీమరాజు, పోతురాజు, గోపాలరావు, ముత్యాలు, వెంకయ్య, జోగారావు, మంగరాజు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పివికి భారతరత్న దేశానికి గర్వకారణం

*దమ్మపేట, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):*
బహుభాషా కోవిదుడు, అపర చాణిక్యుడు, ఆర్థిక సంస్కరణలకు



ఆధ్యుడు దివంగత మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న రావడం దేశానికే గర్వకారణమని కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పివి చేసిన సేవలను గుర్తించి ఆలస్యంగా అయినా కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవించడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పివి తీసుకొచ్చిన సరళీ కృత ఆర్థిక సంస్కరణల వల్ల నేడు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పివి నర్సింహారావు కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చిన్నబాబు, గట్ల వెంకటేశ్వరావు, పసుమర్తి రామభద్రం, యుగంధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మియాజానీ జీవితం నేటి తరానికి ఆదర్శం

*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):*
కామ్రేడ్ మియాజానీ జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా పేర్కొన్నారు. ఆదివారం అశ్వారావుపేటలో సయ్యద మియాజానీ 15వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మియాజానీ చిత్రానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మియాజానీ ప్రజల పక్షాన నిబద్ధతగా పనిచేసిన నాయకుడని అన్నారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత ఆయనదని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ సలీమ్, యార్లగడ్డ భాస్కరరావు, రామకృష్ణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.




## సెయింట్ పాల్ సిఎస్ఐ చర్చిలో కోత పండుగ వేడుక

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):*



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల సెయింట్ పాల్స్ సిఎస్ఐ టౌన్ చర్చిలో ఆదివారం కోత పండుగ(ప్రథమ ఫలాల) పండుగను ఘనంగా



నిర్వహించారు. ఈ నేపథ్యంలో చర్చిలో క్రైస్తవ సోదరులు, సంఘస్థులు తమకు కలిగిన దానిలో పంటలు చెందిన ప్రథమ ఫలాలను దేవునికి అర్పించారు. చర్చి ఫాస్టర్ డాక్టర్ రెవరెండ్ సుధకార్ ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు ఆలపించారు. ప్రథమ ఫలాల పండుగ ప్రాధాన్యతను వివరించారు.

## ఆర్ఎంపి, పిఎంపిల క్యాలెండర్ ఆవిష్కరణ

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):*
ఆర్ఎంపి, పిఎంపి, సిపి, ఐపి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించడం



జరిగింది. స్థానిక సూర్యపబ్లిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటికి మారుమూల ప్రాంతాల్లో ప్రథమ చికిత్స అందించేది గ్రామీణ వైద్యులే అని అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రథమ చికిత్స చేసి అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని సూచించారు. సంఘ జిల్లా అధ్యక్షులు సత్యవరపు జగదీష్ మాట్లాడుతూ ఆర్ఎంపిలకు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, ప్రభుత్వం ద్వారా ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, జిల్లా జాయింట్ సెక్రటరీ సతీష్, మండల అధ్యక్షులు కృష్ణ, శంకరం, సత్యనారాయణ, చంద్రశేఖర్, తాతరావు, ఎస్‌కె వలీ తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్ -4 ఫలితాల్లో ఎస్టీ మహిళా విభాగంలో ప్రథమ స్థానంలో అనూష

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):*
ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన టిఎస్.పిఎస్‌సి గ్రూఫ్ ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, గట్టుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన నాయకపోడు తెగ (ఎస్టీ)కి చెందిన నల్లబోతుల అనూషఎస్టీ మహిళా విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఎస్టీ జనరల్ మరియు జనరల్ మహిళా విభాగంలో 7వ ర్యాంకు, భద్రాద్రి జిల్లా స్థాయి జనరల్ విభాగంలో 52వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 2228వ ర్యాంకు సాధించడ జరిగింది. గత ప్రభుత్వంలో నిర్వహించిన గ్రూఫ్ -1 ఫలితాల్లో మంచి మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించినప్పటికీ పేపర్ లీకేజ్ కారణంగా గ్రూఫ్ -1 రద్దవడం జరిగింది. ఆమె చదువు మండలంలోని సాధారణ ప్రభుత్వ పాఠశాలలో యుపిఎస్ గట్టుగూడెం, జెడ్పిహెచ్ఎస్ బి. గంగారం, అలాగే (ఐఐఐటి) బీటెక్ నందు సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేయడం జరిగింది. అనూష తండ్రి మద్దులగూడెం ఎస్టీ కాలనీ టిడబ్ల్యుపిఎస్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తల్లి సాధారణ గృహిణి. తన లక్ష్యం గ్రూఫ్ -1 ఉద్యోగం సాధించడమని అందుకు తను కష్టపడి చదువుతున్నట్లు తెలిపింది. సాధారణ మధ్య తరగతి కుటుంబం నుండి గ్రూఫ్ -4లో ఉద్యోగం సాధించడం పట్ల పూర్వ పాఠశాలల గురువులు, ఆదివాసీ నాయకపోడు సేవాసంఘం నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, గ్రామ పెద్దలు అనూషను అభినందించారు.



## బాలుర హాస్టల్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

వైరా, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



వైరాలోని 12వ వార్డులో ఉన్న షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహంలో వైరాలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలకు డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 10/10 ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ఎంతో క్రమశిక్షణతో తీర్చిదిద్దడంలో బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి తేజావత్ దశరథ్‌ను ఆయన అభినందించారు. అనంతరం మధిర ఏఎస్‌సిడివో కొత్తా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైరాలో బాలుర వసతి గృహ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే ప్రథమస్థానంలో నెంబర్‌వన్‌లో ఉంచాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను క్రమశిక్షణతో పాటు మంచి నడవడికతో పిల్లలను తీర్చిదిద్ది పద్ధతి ప్రకారం మెనూ అందించి బాలుర ఆరోగ్య విషయాల్లోను క్రమశిక్షణ పర్యవేణతో గమనించి శ్రద్ధ వహిస్తున్న బాలుర సంక్షేమ హాస్టల్ అధికారి తేజావత్ దశరథ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను వారంలో అందజేసే మెనూను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, టూటర్స్, బాలుర సంక్షేమ అధికారి తేజావత్ దశరద్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పోతినేని

వైరా, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా ఇంచార్జి కార్యదర్శి యర్రా శ్రీకాంత్ హాజరై నూతన సుంకర వినయ్‌సాగర్, మనీషా వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, సంపూర్ణ దంపతుల ద్వితీయ కుమారుడు సుంకర వినయ్‌సాగర్ వివాహం వైరా మండలం కొస్టాల గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాచర్ల భారతి, చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ,దొంతెబోయిన నాగేశ్వరరావు, వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ప్రముఖ న్యాయవాది మందడపు శ్రీనివాసరావు, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, సిపిఎం మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతిబోయిన నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, ప్రముఖ డాక్టర్ దారెల్లి కోటయ్య, టిడిపి నాయకులు సురేందర్, చావా కాంతారావు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, సిపిఎం పార్టీ శ్రేణులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మద్యం అధిక ధరల విక్రయాలపై ఆసక్తికరమైన చర్చ

**సిండికేట్ అంశంపై ఎక్సైజ్ సీఐ, ఎంపీటీసీల మధ్య వాగ్వివాదం**

**ఆధారాలతో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం : ఎక్సైజ్ ఎస్ఐ**

**సాదాసీదాగా ముగిసిన ఎంపీపీ సమావేశం**

కారేపలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :

సింగరేని మండలంలో పలు గ్రామ పంచాయితీలో బెల్ట్ షాపుల ద్వారా విక్రయాలు కొనసాగుతున్న మద్యం ప్రభుత్వ ధర కంటే అదనంగా వసూలు చేస్తున్నారని, దీనిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవడం లేదని ఎంపీటీసీలు పెదబోయిన ఉమాశంకర్, దారావత్ ఫాంద్యా నాయకులు ఎక్సైజ్ ఎస్ఐను



నిలదీశారు. ఈ సందర్భంగా ఆధారాలతో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ తెలిపారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో ఆదివారం సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ నివేదికను సభ్యులకు వివరిస్తుండగా మద్యం అధిక ధరలపై ఎక్సైజ్ శాఖ ఎంపీటీసీల మధ్య ఆసక్తికరమైన చర్చ కొనసాగింది. మండలంలో 4 మద్యం దుకాణాలు సిండికేట్‌గా ఏర్పడి ప్రభుత్వ ధర కంటే అదనంగా వసూలు చేస్తున్నారని ఈ విషయమై వివరణ ఇవ్వాలని ఇరువురి ఎంపీటీసీలు ఎక్సైజ్ ఎస్ఐను నిలదీయగా ఆ విషయం నా దృష్టికి తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. గ్రామాల్లో నాటు సారా విక్రయ దారులపై దాడులు చేయడం కేసులు పెట్టడంలో చూపెడుతున్న శ్రద్ధ గ్రామాల్లో మద్యం ప్రభుత్వ ధరకి అమ్మేలా చూడాలని కోరారు. కాగా రేషన్ షాపులకు సంబంధించి గ్రామాల్లో డీలర్లకు అవి సూచ సూచనలు జారీ చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖకు సంబందించి ఏవో ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... 2023-24 యాసంగి వంటకాలానికి గాను 13,880 రైతులకు రూ. 18కోట్ల 32లోలు అందజేయాల్సి ఉంది. దీనిలో భాగంగా ఇప్పటివరకు 9963 మంది రైతులకు రూ. 7కోట్ల 87లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగతా ఖాతాల్లో కూడా రైతు బంధు జమ చేయపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి మండలంలో రైతు భీమా పతకం ద్వారా గడిచిన 3 నెలల కాలంలో 7గురు రైతులు చనిపోగా, నామిని ఖాతాలో రూ. 5లక్షలు చొప్పున జమ చేసినట్లు తెలిపారు. అదే విధంగా రైతులు సాగుచేసిన పంట నమోదు కార్యక్రమంలో భాగంగా 5వ్యవసాయ క్లస్టర్లలో 5గురు ఏఈవోలు వారి క్లస్టర్‌లో పంటల నమోదు8 కార్యక్రమం నమోదు చేశారన్నారు. దీనిలో భాగంగా మండలంలో సుమారు 400ల ఎకరాల్లో (వం) (పీఎడిడివై), 300 ఎకారాల్లో మొక్కజొన్న, 250 ఎకరాలలో జొన్న, 80ఎకరాలలో పెసర సాగుచేసినట్లు పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించి అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ సమావేశానికి స్పెషల్ అధికారులు హాజరు కాకపోవడం కోసం మెరుపు సమావేశంలో జడ్పీటీసీ వాన్ కూడా జగన్ ఎంపీ ఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి

**ప్రజా ఆమోద నిర్ణయాలకు వ్యతిరేకం కాదు...**

**మండల బీఆర్ఎస్ నేతలు**

కారేపల్లి,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలకు అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదపోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి



శ్రీనివాసరావులు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలైన చీమలపాడు వరకు గతంలో ఇల్లందు, చీమలపాడు, ఖమ్మం చీమలపాడు బస్ సర్వీసులు కొనసాగించే వారు ఉన్నారు. అయితే ఏజన్సీ ప్రాంతాల నుండి ఖమ్మం ఇల్లందు చేరుకోవాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇల్లందు ఖమ్మం పట్టణాల్లో నుండి ఆర్టీసీ సర్వీసులు పునరుద్దరించాలని కోరారు. ఇకపోతే కారేపల్లి, డోర్నకల్ రహదారి మార్గంలో గతంలో కమలాపురం వరకు కొనసాగిన సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా ప్రజా ఆమోద నిర్ణయాలకు వ్యతిరేకం కాదని ప్రభుత్వ పథకాలు అందరికీ వర్తింపజేసేలా చూడాలని కోరారు. యాసంగి సీజన్‌లో రైతులకు రైతుబంధు పథకాన్ని అందజేయాలని కోరారు. మండలంలో అనేక మంది రైతులకు పెట్టుబడి పైకం అందలేదన్నారు.

## జిరాక్స్ సెంటర్ ప్రారంభంభించిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

కారేపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :

సింగరేణి మండలం మొట్లగూడెం గ్రామ పంచాయితీలో ఆదివారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం పవన్, కళ్యాణ్ పవన్‌లు ఆన్‌లైన్ సెంటర్ జిరాక్స్ సెంటర్‌ను టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... యువత నిరాశ నిస్పృహలకు గురికాకుండా స్వయం ఉపాది పథకాల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం వెకంటేశ్వర్లు, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, సన్నీ, పొడుగు వెంకటయ్య, బుగ్గ సురేందర్, బాల శ్రీను, శంకరన్న, కనకం ఉపేందర్, శేషగిరి, బండి సత్యనారాయణ, వెంకట్రావు, గంగిని వెంకటేశ్వర్లు, వెంకటప్పారావు, అశోక్, లక్ష్మణ్, తాటి రామారావు, కల్తీ నవీన్, పూనెం కిరణ్, సూరబాక సురేందర్, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు మహిళలు

పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)

పెనుబల్లి బిసి కాలనీలోని మసీద్ వద్ద ఖాళీ ప్రదేశంలో చుట్టు ప్రక్కల నివాసముంటున్న వారి చిన్న పిల్లలు రోజు ఆడుకుంటూ ఉంటారు. ఆదివారం కావడంతో ఉదయం నుండే పిల్లలు పల్లె ప్రకృతి వనం, మసీదు వద్ద ఆడుకుంటున్నారు. ఆ ప్రదేశంలో ఇద్దరు గుర్తు తెలియని మహిళలు అనుమానాస్పదంగా ముఖాలకు ముసుగు ధరించి సంచరిస్తుండగా స్థానికులు గుర్తించి అటుగా వెళుతున్న మాజీ సర్పంచ్ తావు నాయక్, స్థానిక మహిళలు అనుమానంతో వారిని విచారించగా వారి వద్ద బిస్కెట్లు, చాక్లెట్లు ఉండటంతో అనుమానం బలపడి ఇద్దరు మహిళలను నిలదీయడంతో పొంతన లేని సమాధానం చెప్పి



ఉడాయించారు. స్థానికులు తేరుకుని ఇద్దరు మహిళల కోసం గాలింపు చేపట్టినా జాడ తెలియకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# సత్తుపల్లి రజక సంఘం అధ్యక్షుడిగా నాగభూషణం ఎన్నిక

సత్తుపల్లి,ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడిగా వీరవాడ నాగభూషణం 309 ఓట్ల అధిక్యంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సత్తుపల్లి పట్టణ రజక సంఘం ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మట్టా దయానంద్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్‌లకు ఆత్మీయుడుగా ఉంటూ రజక సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీచేసి 309 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ నాగెలుపుకు సహకరించిన ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్‌లు, నా స్నేహితులు, ఆ ఆత్మీయులు, నా కుటుంబ సభ్యులు, రజక బంధువులకు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు రజక కులాల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతంటి నర్సింహారావు, మరికంటి సత్యనారాయణ,



ఈలప్రోలు రామ్మూర్తి, సిరికొండ వెంకటేశ్వరరావు, టోపి శ్రీనివాస్, గజ్జెలి శ్రీనివాసరావు, కోటా సత్యనారాయణ, పైలా సాయి శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, మల్లెలి శ్రీనివాస్, ఆకూటి ఏసుబాబు, కోటా వెంకటేశ్వరరావు, రేగుముడి ప్రభాకర్, రేగుమూడి చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఈనెల 13న నల్లగొండ జిల్లాకేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్‌లను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌కుఅప్పగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలకు, రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ నీళ్లకోసం జంగ్ సైరన్ మోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్నివ్యతిరేకించాలన్నారు. నల్లగొండలో నిర్వహించే బహిరంగసభకు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు పార్టీలకతీతంగా తరలిరావాలని కోరారు. అనంతరం బహిరంగసభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ



సమావేశంలోమాజీమండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మాజీ జడ్‌పిటిసి నారాయణరెడ్డి, నాయకులు సుదర్శన్, జగతయ్య, గురవయ్య, శంకర్, సైదులు, వీరారెడ్డి, నాగార్జున, నర్సయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ఈనెల 12న స్థానిక మున్సిపాల్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు. నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై జనవరి 23న ఎన్నికల అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస సమావేశంలో 13మంది కౌన్సిలర్లకుగాను 13మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా



చేతులెత్తడంతో చైర్మన్ చందమల్ల జయబాబు పదవి కోల్పోయారు. 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి వార్డు కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్ ఎన్నిక కూడా నిర్వహించాల్సి ఉంది. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి ఈనెల 12న ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని జిల్లాకలెక్టర్‌కు మున్సిపల్ కమీషనర్‌కు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఎన్నిక సమావేశం నిర్వహిస్తున్నట్లు




## గృహ జ్యోతి పథకం లబ్దిదారుల ఎంపిక పరిశీలన

కల్లూరు, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో గృహ జ్యోతి పథకం క్రింద లబ్దిదారుల ఎంపికను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఈ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌పై శీలం బ్రహ్మారెడ్డి హర్షం

కల్లూరు, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)



అసెంబ్లీలో ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తరువాత అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రజా పరిపాలనలో ప్రజా రంజకంగా ప్రవేశ పెట్టిన తొలి బడ్జెట్ తోనే ప్రజల కష్టాలు దాదాపు తీరిపోయాయని తెలిపారు.

## పదమూడు రోజులకే ఎంపిడిఓ బదిలీ

తల్లాడ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)



గత నెల 29వ తేదీన తల్లాడ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన చిట్యాల సుభాషిణి మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఎంపిడిఓల బదిలీల్లో భాగంగా సుభాషిణి మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. రెండు రోజుల్లో కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎంపిడిఓలు ఖమ్మం జిల్లాలో బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఉమ్మడి జిల్లాలో భారీగా ఎంపీడీవోలు బదిలీలు

ఖమ్మం,ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) :

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా ఎంపీడీవోలు బదిలీ అయ్యారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృశ్య ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఎంపీడీవోలను ప్రభుత్వ బదిలీ చేసింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 15మంది, ఖమ్మం జిల్లాలో 18మంది ఎంపీడీవోలను బదిలీ చేస్తూ బిఆర్ అండ్ ఆర్‌ను ఈ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారి స్థానాల్లో కొత్తవారిని అధికారులు నియమించారు. ఆయా మండలాల్లో నూతనంగా నియమితులైన ఎంపీడీవోలు 2రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. సాధారణ బదిలీల్లో భాగంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు అధికారులను ముందస్తుగా బదిలీలు చేపట్టారు.


## పదమూడు రోజులకే ఎంపిడిఓ బదిలీ

తల్లాడ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)

గత నెల 29వ తేదీన తల్లాడ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన చిట్యాల సుభాషిణి మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఎంపిడిఓల బదిలీల్లో భాగంగా సుభాషిణి మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. రెండు రోజుల్లో కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎంపిడిఓలు ఖమ్మం జిల్లాలో బాధ్యతలు చేపట్టనున్నారు.

## నెలనెలా వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన 14వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 96 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో రోగులకు జనరల్ వైద్య సేవలను ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి జనరల్) అందచేసారు. బిపి, షుగర్ వ్యాధులకు సంభందించిన రోగులకు రూ.100లకే నెలకు సరిపడా మందులను పంపిణీ చేసారు. ఈ వైద్య శిభిరంలో గామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా రోగులకు బిపి వైద్య పరీక్షలు చేసారు. స్దానిక ప్రభుత్వ హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, స్దానిక వసుంధర ఒకేషనల్ నర్సింగ్ విద్యార్దులు రోగులకు మందుల పంపిణీ, రక్త పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నర్సింహరావు, ఏలూరి కోదండరామారావు, బొడ్డు బాబూరావు, సామాల మల్లిఖార్జున్, అబ్దుల్‌రహీం, వల్లభనేని భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### -డిఎంహెచ్‌వో డాక్టర్ రామునాయక్ వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని డిఎంహెచ్‌వో డాక్టర్ రామునాయక్ వెల్లడించారు. ఆదివారం రాయగూడెం, పైనంపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఆయా గ్రామాలలో జ్వరపీడితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాలను ఆయన పరిశీలించారు. రోగులకు వైద్య సేవలను అందచేస్తున్న జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ సేవలను ఆయన పరిశీలించారు. రోగులకు మందులను పంపిణీ చేసారు. గ్రామాలో మురుగు కాల్వలను ఆయన పరిశీలించారు. మురుగు కాల్వలను శుభ్రం చేయాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆధేశించారు. ప్రతి రోజు వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే చేస్తూ మూడు రోజుల పాటు వైద్య శిభిరాలను నిర్వహించాలని ఆయన చెప్పారు. జ్వరం సోకిన వారు వెంటనే నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవోలు ఎస్.చంద్రశేఖర్, భూక్య వీరన్న, ఏఎన్ఎం స్వాతి, పంచాయతీ కార్యదర్శులు దార ప్రసాదు, విజయలక్ష్మీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గృహజ్యోతి పధకంను సద్వినియోగం చేసుకోండి

### -విద్యుత్ ఏఈ కే.రామారావు వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

ఈ నెల 12వ తేదీన నేలకొండపల్లి గ్రామం నందు ప్రభుత్వ గృహజ్యోతి పథకం కొరకు విద్యుత్ వినియోగదారుల నుంచి వివరాలు సేకరించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు విద్యుత్ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గృహజ్యోతి పథకం కోసం వివరాలు నమోదు చేసుకునేందుకు నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, పిఏస్సార్ సెంటర్‌లోని విద్యుత్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ యార్డు నందు గల రైతువేదిక నందు కౌంటర్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొరకు ప్రజాపాలనలో ఇచ్చిన ధరఖాస్తు రసీదు, ఇంటి కరెంట్ బిల్లు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, మొబైల్ సెల్ నెంబర్‌ను తీసుకుని రావాలని ఆయన చెప్పారు. ఈ కౌంటర్‌లలో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు వివరాలు నమోదు చేసుకుంటారని ఆయన తెలిపారు.



## అగ్నిహోమం నిర్వహించిన ఆర్యవైశ్య కులస్దులు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల కులదేవత అయిన శ్రీవాసవిమాత ఆత్మార్పణ దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని సత్యసాయిబాబా మందిరం నందు స్దానిక వాసవి క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు ఆర్యవైశ్య కులస్దులైన 200 మంది వాసవిమాత కుటుంబ సభ్యులు పురోహితులు పంతంగి పవన్‌కుమార్‌శర్మ పర్యవేక్షణలో అగ్నిహోమం నిర్వహించారు. సుమారు 5వేల సంవత్సరాల క్రితం శ్రీవాసవిమాత అగ్నిగుండము లోకి ప్రవేశించిన రోజున 102 మంది ఆర్యవైశ్య గోత్రికులు కూడా అగ్నిగుండం లోకి ప్రవేశించారు. ఈ గోత్రికులకు సంభందించిన వారే నేడు హోమంలో పాల్గొన్నారు. అనంతరం 300 మంది ఆర్యవైశ్య కులస్దులకు తీర్ద,ప్రసాదాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, విశిష్ట అతిధిగా నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, క్యాబినేట్ ట్రెజరర్ మాసెట్టి వరప్రసాదు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, రీజియన్ కార్యదర్శి కొత్త కరుణ, డిస్ట్రిక్ ఆఫీసర్ దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రతినిధులు కడవెండి విశ్వనాధగుప్తా, బూర్లే పుల్లారావు, వెన్నమూరి సుబ్బారావు, కొత్త రాణి, మాటూరి శేషగిరిరావు, వల్లభు పరిమళ, నాగేశ్వరరావు, అత్తులూరి నాగలక్ష్మీ, గెల్లా మధు తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి బదిలీ

*కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్‌రెడ్డి ఆదివారం బదిలీ అయ్యారు.త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారులు ఎంపీడీవోల సాధారణ బదిలీలో భాగంగా విజయభాస్కర్‌రెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేశారు.ఆయన స్దానంలో ఇంకా ఎవ్వరిని నియమించలేదు.1,2రోజుల్లో ప్రభుత్వం నూతన ఎంపీడీవోను నియమించనుంది.ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి సుమారు 10 నెలల పాటు ఇక్కడ బాధ్యతాయుతంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించారు.అందరి మన్ననలు పొందారు. మండల అభివృద్దికి, ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారు.






## ఘనంగా తరిమెల నాగిరెడ్డి జయంతి సభ

*కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు, లెనినిస్టు) యుసీసీఆర్ఐ (ఎంఎల్) పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యలో భారత విప్లవోద్యమ



అగ్రనాయకులు తరిమెల నాగిరెడ్డి జయంతి సభను ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపిడీఆర్) ఖమ్మం జిల్లా కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య పాల్గొని మాట్లాడుతూ.... నాగిరెడ్డి భారత విప్లవ ఉద్యమంలో 35ఏళ్ళకు పైగా వెలుగొంది పీడిత ప్రజల హృదయాలలో ఆయన శాశ్వతస్దానం సంపాధించుకున్నారని అన్నారు.1917 అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో పుట్టి దేశంలో కొనసాగుతన్న ప్యూడల్ దోపిడీ వ్యవస్థను భూస్దాపితం చేయడానికి సమ సమాజం స్దాపనకు తన సర్వస్వాన్ని అర్పించి దేశవ్యాప్తంగా ప్రజాధరణ పొందిన కమ్యూనిస్టు విప్లవ నేత కామ నాగిరెడ్డి తన విద్యార్ది దశలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు.ఈ సందర్భంగా నవోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు.ఈ సభలో కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్ధ (ఓపిడిఆర్) దండా లింగయ్య, భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు, లెనినిస్ట్) రాష్ట్ర నాయకులు పోలెబోయిన ముత్తయ్య, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రదాన కార్యదర్శి కల్తీ రామచంద్రయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రదాన కార్యదర్శి షేక్ సోంద్‌మియాలు పాల్గొన్నారు.

## రిజల్ట్స్‌లో అన్నదమ్ములకు బెస్ట్ ర్యాంక్స్

*కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల బంజరకు చెందిన అన్నదమ్ములు గ్రూప్ 4 రిజల్ట్స్‌లో ఆదర్శంగా నిలిచారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గంగారపు సత్య నారాయణ, జ్యోతిల కుమారులు రత్నేశ్వరనాయుడు 5వ ర్యాంక్, సాయికృష్ణమనాయుడు 35వ ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా వారిని గ్రామస్తులుతో పాటు పలువురు ఆదివారం అభినందించారు.



## అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో తుపాకుల రమేష్, శిరీష దంపతుల కుమార్తెలు గీత, యశ్వితల పుష్పాలంకరణ వేడుకలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డిలు ఆదివారం పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్ధానిక ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ సర్పంచులు లకావత్ సునీత, కొడెం సులోచన, మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నర్సయ్య, సింగం వెంకన్న,జర్నలిస్టు బండి గురునాథం, రెడీయా, గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, పుచ్చకాయల ప్రభాకర్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, నల్లమోతు మురళి, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్, లావుడ్యా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం






**-భక్తరామదాసుకు పట్టువస్త్రాలను సమర్పించిన కంచర్ల వంశస్థులు**

**-జయంతి ఉత్సవాలకు హాజరుకానున్న మంత్రులు**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్తః**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరం నందు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు జరుగనున్న భక్తరామదాసు 391వ జయంతి ఉత్సవాలకు సర్వం సిద్దమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ జయంతి ఉత్సవాలకు తొలిరోజైన సోమవారం ప్రారంభించేందుకు భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం వారు అన్ని ఏర్పాట్లు చేసారు. రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు భక్తరామదాసు జయంతి ఉత్సవాలు జరిపేందుకు నిర్ణయించిన విషయం విధితమే. భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తరామదాసు పదవతరం వారసుడు కొత్తగూడెంకు చెందిన కంచర్ల శ్రీనివాసరావు, నాగలక్ష్మీ దంపతులు ఆదివారం ఇక్కడి భక్తరామదాస ధ్యాన మందిరం నందు పట్టువస్త్రాలను భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్‌కు అందచేసి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యామ్‌ప్రసాదు పాల్గొన్నారు. అలాగే, భక్తరామదాస ధ్యాన మందిరం ఆవరణలో రూ.3కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న భక్తరామదాస ఆడిటోరియం నిర్మాణ పనులను ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యాంప్రసాద్, వారి సోదరుడు పవర్‌మేక్ సంస్థ అధికారి సత్యనారాయణ పరిశీలించి అనంతరం భక్తరామదాస ధ్యాన మందరింలో ప్రత్యేక పూజలు చేసారు. జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆధేశాల మేరకు ఇక్కడ నూతనంగా నిర్మిస్తున్న ఆడిటోరియం నందు భక్తరామదాస జయంతి ఉత్సవాలు జరిపేందుకు ఆడిటోరియంను సిద్ధం చేస్తున్నట్లు ఆర్‌బి ఎస్ఈ శ్యామ్‌ప్రసాదు తెలిపారు. మూడు రోజుల పాటు జరుగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్‌లతో పాటు మరి కొందరు ప్రముఖులు హజరౌతున్నట్లు నిర్వాహకులు కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ మూడు రోజుల పాటు జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా రామదాసు కీర్తనలు, నవరత్న కీర్తనలు, సంగీత, నృత్య, ధాశరధీ శతక పద్యాలు, భజనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల కోసం నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసారు. ఇక్కడి భక్తరామదాస ధ్యాన మందిరంను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. గ్రామంలో స్వాగత ద్వారాలను, మైకులను ఏర్పాటు చేసారు. భక్తరామదాసు జయంతి ఉత్సవాలలో భక్తులు, కళాకారులు, భక్తరామదాసు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భక్తరామదాస విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి తెలిపారు.

# ఇంగ్లీష్ పంతుళ్ళకు పాఠాలు

**-విద్యార్థులకు ఆంగ్ల విద్యాబోధన అర్ధమయ్యేలా బోధన చేసేందుకు సువర్ణ అవకాశం**

**-ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ప్రారంభించినందున, ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఇంగ్లీష్ విద్యా బోధన మరింత మెరుగు, పటిష్టంగా పరిచి గిరిజన విద్యార్ధులకు అర్ధమయ్యే విధంగా ఆంగ్లంలో పాఠ్యాంశాలు బోధించడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. ఆదివారం సారపాకలోని బిపిఎల్ జూనియర్ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు వారానికి 20 మంది చొప్పున ఎంపిక చేసి,ఊ బిపిఎల్ కళాశాలలో పనిచేయుచున్న నిష్ణాతులైన ఇంగ్లీష్ లెక్చరర్‌లనే ఇంగ్లీష్‌లో విద్యాబోధన, ఇంగ్లీషులో మాట్లాడుకునే విధానం, నైపుణ్యాల గురించి క్షుణ్ణంగా అర్ధం చేసుకొని, గిరిజన విద్యార్ధులకు వారికి అర్ధమయ్యే రీతిలో బోధించడానికి ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ క్యాక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం ఇంగ్లీష్ పాఠశాలలుగా కన్వర్ట్ చేసిన పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీసి, ఇంకా కట్టుదిట్టంగా ఇంగ్లీషు భాషపై మక్కువ కలిగేలా వారికి ఇంగ్లీష్ భాషలో అన్ని విధాల పదాలను, పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయినీలకు,



సంబంధిత లెక్చరర్లు వారికి అర్ధమయ్యే వరకు తెలియచేయాలని ఆయన అన్నారు. ప్రతి ఆదివారం ఈ శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులు లెక్చరర్లు ఇంగ్లీష్ భాష, దానికి సంబంధించిన మెళకువలు బోధిస్తున్నప్పుడు చాలా శ్రద్ధగా విని, పిల్లలకు అర్ధమయ్యే రీతిలో బోధించాలని ఆయన అన్నారు. గిరిజన విద్యార్ధులకు ఇంగ్లీష్ భాషలో విద్యాభివృద్ధి, ఇంగ్లీష్ సబ్జెక్టులపై గిరిజన విద్యార్ధులు బలోపేతం కావడానికి, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి, తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లకు అభినందిస్తున్నట్లు పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, ఖమ్మం ఏసిఎంఓలు రమణయ్య, నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో సబ్‌ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

**- ఐజి తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ**

**క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త ఫిబ్రవరి 11:**

జిల్లాలో సబ్‌ఇన్‌స్పెక్టర్లను బదిలీచేస్తూ మల్టీజోన్2 ఐజి డాక్టర్ తరుణ్‌జోషి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు 13 మందిని వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలోజు కృష్ణకుమార్ ఖానాపురం హవేలి నుండి బదిలి జరిగింది. బి.గిరిధర్‌రెడ్డి తిరుమాలాయపాలెం, తోట నాగరాజు నేలకొండపల్లి, ఎ.కిరణ్‌కుమార్ కూసుమంచి, పెంటారి సంతోష్ ఖానాపురం హవేలి స్టేషన్‌లో నియమితులయ్యారు. బలగాని సతీష్ ఖమ్మం త్రీటౌన్, వి. సురేష్ ఖమ్మం రూరల్, వంశీకృష్ణ ఖమ్మం టుటౌన్, వరాల శ్రీనివాస్ విఆర్ ఖమ్మం, ఎన్. శ్రీకాంత్ విఆర్ ఖమ్మం, వెంకటకృష్ణ టాస్క్‌ఫోర్స్, యాకూబ్ విఆర్, ప్రభుదాస్ విఆర్ ఖమ్మం కు స్థానభ్రంశం కలిగింది. బదిలీ అయిన వారందరూ వారికి కేటాయించిన స్థానాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అట్టడుగు వర్గాలకు మేలు చేకూర్చే బడ్జెట్

**-నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్**

**-ఖమ్మం నుండి మొదటి ఆర్థిక మంత్రిగా భట్టి రికార్డ్**

**-రేవంత్, భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:**




ఆర్ధిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అట్టడుగు వర్గాల ప్రజలకూ మేలు చేసే విధంగా ఉందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు వీరభద్రంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్ధిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్కను చూశామని, అదే మల్లు భట్టి విక్రమార్కను డిప్యూటీ సీఎం, ఆర్ధిక శాఖ మంత్రిగా చూడటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్ధిక అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు కృతనిచ్చేయుడైన మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా వాసి అవ్వడం జిల్లాకు ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిందని తెలిపారు. జిల్లాకు మొట్టమొదటిసారిగా ఆర్ధిక మంత్రి పదవి రావడం, భట్టి విక్రమార్కకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లు కార్పొరేట్ సంస్థలకు ఊతమిచ్చేలా ఉండేవని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ బడ్జెట్ మాత్రం అందుకు భిన్నంగా తయారు చేయబడిందని తెలిపారు. కౌలు రైతులకు. నిరుద్యోగులకు అన్ని వర్గాల పేద ప్రజలకు పెద్దపీట వేసేదిగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలా పథకం అమలుకు దాదాపు రూ.53196 కోట్లను కేటాయించడం జరిగిందని, అది కూడా ప్రాథమిక అంచనాగానే ప్రకటించారని తెలియజేశారు. అదేవిధంగా బీసీ సంక్షేమానికి, మైనార్టీ సంక్షేమానికి తగిన ప్రాధాన్యతనిస్తు అన్ని వర్గాల ప్రజలకు ఊరట కలిపించరన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాష్ట్రంలో ఒకే ప్రభత్వం ఉంటే అభివృద్ధిని పరుగులు పెట్టించోచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.